తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | ఆదివారం 06 ఏప్రిల్ 2025 | పేజీలు-23

## గరీబోలు సైతం సన్నబియ్యం తినాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం





# నక్సల్స్ శాంతి మంత్రం

ఆపరేషన్ కగార్ పేరుతో దండకారణ్యంలో కొనసాగుతున్న గాలింపు చర్యలతో శాంతి చర్చలకు తాము సిద్ధమేనని భారత కమ్యూనిస్ట్ పార్టీ (మావోయిస్ట్) ప్రకటించింది. గతంలో కూడా దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నక్సల్స్‌ను శాంతి చర్చలకు ఆహ్వానించడం ముఖాముఖి చర్చలు జరగడం తెలిసిందే. కానీ అవి చివరకు ఫలించలేదు. ఇప్పుడు మావోయిస్టుల్లో కూడా ఎన్నడూ లేని విధంగా నిస్పృహ ఆవరించినట్టు చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో ఇటీవల ఎన్‌కౌంటర్‌లో బయటపడిన ఒక లేఖ బట్టి తెలుస్తోంది. నక్సలైట్లకు సురక్షిత ప్రాంతమంటూ లేకుండా పోయిందని ఆ లేఖ వెల్లడించింది. అయితే ఇప్పుడు శాంతి చర్చలు జరిపేందుకు అనువైన వాతావరణం తీసుకురావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) డిమాండ్ చేసింది. ఆ పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరుతో తాజాగా విడుదల చేసిన లేఖ వెలుగులోకి వచ్చింది. అయితే మావోలు కొన్ని షరతులు విధించారు. చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర (గడ్చిరోలి), ఒడిశా, జార్ఖండ్, మధ్యప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆపరేషన్ కగార్‌ను ఆపేయాలని డిమాండ్ చేశారు. విప్లవ ప్రభావిత ప్రాంతాల్లో సాయుధ బలగాలతో కొత్త క్యాంపులు ఏర్పాటు చేయొద్దన్నారు. ఈ షరతులకు ఒప్పుకుంటే తక్షణమే కాల్పుల విరమణకు సిద్ధమని ప్రకటించారు. ఆపరేషన్ కగార్ పేరుతో సాధారణ ఆదివాసీ ప్రజానీకంతోపాటు అగ్రనేతల వరకు 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, అనేక మందిని చిత్రహింసలకు గురిచేసి - మిగతా2లో




### పేద కుటుంబాల కడుపు నింపేందుకే

## సన్న బియ్యం పంపిణీ

### చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 05 : వికారాబాద్ జిల్లా చౌడప్పూర్ మండల కేంద్ర పరిధిలోని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చౌడాపూర్ మండల కేంద్రంలో మరియు మండల పరిధిలోని - మిగతా2లో

## కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

### శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):** చిన్నతనంలోనే అంటరానితనాన్ని, కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం వికారాబాద్ పట్టణంలోని బిజేఆర్ చౌరస్తాలో గడ్డం ప్రసాద్ కుమార్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం - మిగతా2లో



# కుల వివక్షను ధైర్యంగా ఎదిరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

-మొదటిపేజీ తరువాయి

ఏర్పాటుచేసిన సభలో సభాపతి గడ్డ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... జగ్జీవన్ రామ్ బీహార్ లోని చిన్న గ్రామంలో పుట్టి దేశ స్థాయిలో అత్యున్నత పదవులను అలంకరించారన్నారు. స్వాతంత్ర్య సమరంలో పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు. భారతదేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా తదుపరి వ్యవసాయ, రక్షణ శాఖలను నిర్వహించి దేశంలో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా కొనసాగిన రికార్డు ఆయన సొంతం అన్నారు. 1936 నుండి 1986 వరకు 50 సంవత్సరాలు చట్ట సభలలో సభ్యునిగా ఉండడం వరల్డ్ రికార్డు అన్నారు. అన్ని వర్గాల ఆదరణ, సేవాభావంతోనే ఆయన అన్ని దశాబ్దాలు రాజకీయ, ప్రజా జీవితంలో కొనసాగారని, నేటి రాజకీయ నాయకులకు బాబు జగజ్జీవన్ రామ్ ఆదర్శమని ఆయన అన్నారు. పదవులకు వన్నె తెచ్చిన నాయకులు బాబు జగజ్జీవన్ రామ్ భారతదేశ మొదటి కార్మిక శాఖ మంత్రిగా దేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించారని తరువాత 1971 లో జరిగిన భారత్ పాక్ యుద్ధ సమయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రిగా ఉన్న జగజ్జీవన్ రామ్ నాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆదేశాలకు అనుగుణంగా విజయవంతంగా సేనలను నడిపించడంతో పాటుగా బంగ్లాదేశ్ దేశ స్థాపనలో కీలక పాత్ర వహించారని ఆయన తెలిపారు. 1974 లో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు హరిత విప్లవాన్ని ప్రారంభించి దేశంలో ఆహార ధాన్యాల కొరతకు పరిష్కారం చూపారని ఆయన అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ సూచించిన అన్ని వర్గాలకు సమ న్యాయం అనే



మార్గంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలకు అందిస్తున్నది. కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అర్హులైన అన్ని వర్గాలకు అందుతున్నాయి. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలెండర్, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం పంపిణీ ఇవన్నీ కూడా అన్ని వర్గాలకు సమంగా అందుతున్నాయన్నారు. అదేవిధంగా మార్చి నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీలకు 42 శాతం వరకు రిజర్వేషన్లను పెంచాలని, అదేవిధంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని తద్వారా తెలంగాణ రాష్ట్రం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ రెండు నిర్ణయాల ద్వారా సమాజంలో మెజారిటీగా ఉన్న దళితులు, వెనుకబడిన తరగతుల వర్గాల వారు రాజకీయంగా విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందుతారని, రెండు బిల్లులు నేను సభాపతిగా ఉండగా జరగడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను, సేవలను మనమందరం గుర్తు చేసుకుని వారి మార్గంలో ప్రజలకు సేవ చేయాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... కుల మతాలకు అతీతంగా, అన్ని వర్గాలను కలుపుకొని సమాజంలో ముందుకెళ్లాలన్నారు. సాంఘిక అసమానతలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేటి యువతరానికి మహనీయుల జీవిత చరిత్ర తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా యువత లబ్ధి పొందాలని కలెక్టర్ సూచించారు. డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, జయంతి ఉత్సవాల అధ్యక్ష , కార్యదర్శులు రమేష్, పెద్ది అంజి, జిల్లా అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ

-మొదటిపేజీ తరువాయి

అదవి వెంకటాపూర్ లో చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్ కుమార్,శివరాం నాయక్,సలీమ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ మాట్లాడుతూ...గ్రామాలలోని పేద ప్రజలు సన్న బియ్యం తినడం అంటే ఏదో ఒక పండగ రోజు లేదా చుట్టాలు ఎవరైనా వస్తే గాని కొనుగోలు చేసి వండుకొని నీ కుటుంబాలు చాలా ఉంటాయని అలాంటి కుటుంబాలకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్నబియ్యంతో లబ్ధిదారుల కుటుంబాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆనందాలు నింపుతుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం అని కొనియాడారు.ప్రజాపాలనలో దరఖాస్తులు ఇచ్చినటువంటి ప్రతి అర్హులైన లబ్దిదారులకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేసి వారికి కూడా సన్నబియ్యం సరఫరా చేస్తామని అన్నారు.మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రతి హామీని దశలవారీగా ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్ఐ లింగప్ప,చెన్నయ్య,యాదయ్య,నర్సింలు,యువ నాయకులు గోపాల్,నర్సింలు,శరత్,రాజశేఖర్,రాఘవేంద్ర,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

సన్న బియ్యం పంపిణీ శుభపరిణామం

లిఎస్టీ సెల్ నాయకులు లావద్యా శ్రీను నాయక్,భాస్కర్ నాయక్

పేదల సంక్షేమానికి కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ తో పేద కుటుంబాలలో వెలుగులు నింపుతూ పౌష్టికాహారాన్ని అందజేయడం శుభ పరిణామం అన్నారు. అంతేకాకుండా రూ. 500 లకే సబ్సిడీ కింద గ్యాస్ సిలిండర్ లను అందజేస్తూ భూమిలేని పేద కుటుంబాలు సన్నబియ్యం తినాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల కల నెరవేరుస్తుందని అన్నారు.గతంలో సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినలేక అమ్ముకునేవారు అని ఇప్పుడు ఆ పరిస్థితి ఉండకపోవచ్చు.పేద మధ్యతరగతి ప్రజలు సన్నబియ్యాన్ని అమ్ముకునే పరిస్థితి లేకుండా తింటారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో సంగీత క్షత్రియ నాయక్,తుకారాం,రవి నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## నక్సల్స్ శాంతి మంత్రం

-మొదటిపేజీ తరువాయి

చంపేస్తున్నారని, అందుకే ఈ యుద్ధాన్ని జినోసైడ్ (నరసంహారం)గా పేర్కొంటున్నట్టు వెల్లడించింది.ఈ లేఖకు చత్తీస్‌గఢ్ సిఎం విజయశర్మ స్పందించారు. మొదట ఈ లేఖ సాధికారత ఎంతవరకు ఉందో పరిశీలిస్తామని పేర్కొన్నారు. గతంలో కూడా కొన్ని సందర్భాల్లో శాంతి చర్చలకు మావోయిస్టులు పిలుపునిచ్చారన్నారు. అయితే ఇప్పుడు శాంతి చర్చలకు మావోయిస్టులు విధించిన డిమాండ్లను పరిగణనలోకి తీసుకునేది లేదన్నారు. గతంలో ప్రభుత్వం శాంతిచర్చల కోసం కమిటీలను ఏర్పాటు చేసిందని, ఇప్పుడు మావోయిస్టులే శాంతి చర్చలకు సిద్ధం అవుతుంటే వారు ఒక కమిటీ లేదా ఒక ప్రతినిధిని నియమించాలని ముఖ్యమంత్రి విజయశర్మ సూచించారు. 2026 మార్చి 31 లోగా చత్తీస్‌గఢ్‌లో నక్సలైట్లు అన్నవారెవరూ లేకుండా నిర్మూలిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే.భద్రతా దళాలు నిత్యం దండకారణ్యాన్ని జల్లెడపడుతున్నాయి. ప్రభుత్వం ఒకవైపు నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం కల్పిస్తూ మరోవైపు నక్సల్ గాలింపు ముమ్మరం చేసింది. ఈ ద్విముఖ వ్యూహం బాగానే పని చేసిందని చెప్పవచ్చు. ఇదంతా ఒక్క రోజులోనే జరిగిందనడం పొరపాటు. నిఘా వర్గాలను బలోపేతం చేశారు. భద్రతా దళాల సాయంతో మావోల పట్టున్న ప్రాంతాలను నిర్వీర్యం చేయగలిగారు. అత్యాధునిక డ్రోన్లు, నిఘా పరికరాలు, కృత్రిమ మేథ, ఉపగ్రహ ఛాయాచిత్రాల వంటి సాయంతో నక్సల్ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయగలుగుతున్నారు. అలాగే నక్సల్స్ ఆర్థిక మూలాలపై కూడా దాడులు జరుగుతున్నాయి. ఎన్ఐఎ, ఇడి వంటి కేంద్ర సంస్థలు కొన్ని కోట్ల రూపాయల నిధులను స్వాధీనం చేసుకుంటున్నాయి.నక్సల్స్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న వారిని కూడా కట్టడి చేయగలిగారు.ఇవన్నీ ఒకవైపు సాగిస్తూనే నక్సల్ ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు బాగా విస్తరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. 2014 నుంచి 2024 మధ్య కాలంలో ఆయా ప్రాంతాల్లో దాదాపు 11,503 కిలోమీటర్ల జాతీయ రహదారులు, 20 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులు ఏర్పాటయ్యాయి. దీనివల్ల అక్కడి ప్రజల జీవన విధానాల్లో, ఆర్థిక పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి. వెయ్యికి పైగా బ్యాంకు శాఖలు, 937 ఎటిఎంల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు ముమ్మరం అయ్యాయి. 2004-2014 మధ్యకాలంతో పోలిస్తే ఇప్పుడు హింసాత్మక సంఘటనలు సగానికి సగం తగ్గాయి. ఏడాది కాలంలోనే చత్తీస్‌గఢ్ ప్రాంతంలో 380 మంది నక్సల్స్ ప్రాణాలు కోల్పోయారు.1194 మంది అరెస్టు కాగా, 1045 మంది లొంగిపోయారు. వాస్తవంగా చెప్పాలంటే నక్సలిజ ప్రభావం చాలా వరకు తగ్గిందనే చెప్పవచ్చు. ఒకప్పుడు మావోయిజానికి ఆదివాసీ యువకులు విపరీతంగా ఆకర్షితులయ్యేవారు. కానీ అప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవు. భూస్వాములకు వ్యతిరేకంగా వర్గపోరాటం సాగించడమే లక్షంగా నక్సల్స్ సాగుతున్నప్పటికీ చత్తీస్‌గఢ్‌లో ధనిక రైతులే తప్ప భూస్వాములు ఎవరూ లేరు. ఇప్పుడు అటవీ భూముల్లోని ఖనిజాల కోసం ఆరాటం పడుతున్న కార్పొరేట్ సంస్థల పైనే ఆదివాసీలు వర్గ పోరాటం చేయాలి. లేదా కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ యంత్రాంగంపై పోరాటం చేయాలి. కానీ ఆర్థిక బలోపేతమే ముఖ్యమనుకుంటున్న ప్రజల ఆలోచనలు ఈ పోరాటాలకు కలిసిరావడం లేదు.మావోయిస్టులతో ప్రభుత్వ చర్చల విషయం ఎన్నోసార్లు వినిపించినా, అది పెద్ద స్థాయిలో కార్యరూపం దాల్చింది మాత్రం 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో.వైఎస్ రాజశేఖర రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం - మావోయిస్టుల మధ్య శాంతి చర్చలు జరిగాయి. 2004 అక్టోబర్ 15 నుంచి 18 వరకు చర్చలు జరిగాయి.ఈ చర్చలకు ముందే, పీపుల్స్ వార్ గ్రూపు మిగిలిన సంస్థలతో కలసి భారత కమ్యూనిస్టు పార్టీ ? మావోయిస్టుగా అవతరించింది. నల్లమల అటవీ ప్రాంతం నుంచి బయటి ప్రపంచంలోకి వచ్చిన మావోయిస్టులు, హైదరాబాద్‌లోని మంజీరా ప్రభుత్వ గెస్ట్ హౌస్‌లో బస చేశారు. ఎంసీఆర్‌హెచ్ఆర్డీ భవనంలో చర్చలు జరిగాయి.ప్రభుత్వంతో పాటు విరసం నాయకులు వరవరరావు, కళ్యాణ రావు వంటి వారు ఈ చర్చలు కార్యరూపం దాల్చడానికి కృషి చేశారు. విశ్రాంత ఐఏఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ వంటి వారు మధ్యవర్తిత్వంలో కీలకంగా వ్యవహరించారు. మావోయిస్టు పార్టీ తరపున రామకృష్ణ, సుధాకర్, గణేశ్, జనశక్తి నుంచి అమర్, రియాజ్ వంటి వారు ఈ చర్చల్లో పాల్గొన్నారు.ప్రభుత్వం తరపున అప్పటి హోం మంత్రి జానా రెడ్డి సహా 8 మంది బృందం చర్చల్లో పాల్గొంది. భూమి లేని వారికి భూమి పంపిణీపై ప్రధానంగా అప్పటి చర్చలు సాగాయి. చర్చలు సానుకూలంగా జరిగాయని, మళ్లీ చర్చలు జరుపుతామని మొదట్లో ప్రకటించినా, మొత్తంగా ఆ చర్చలు సఫలం కాలేదు.2005 జనవరి 17న తాము చర్చల నుంచి తప్పుకుంటున్నట్టు ప్రకటించింది మావోయిస్టు పార్టీ. 2004 ఎన్నికల ముందు తెలుగుదేశం పార్టీ హయాంలో మావోయిస్టుల ఏరివేతను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎలా చురుగ్గా చేపట్టిందో, ఈ చర్చల విఫలం తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అలానే మావోయిస్టుల ఏరివేతను కొనసాగించింది తరువాత కూడా ఈ చర్చల అంశం చర్చకు వస్తూనే ఉంది. అనేకసార్లు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి, మావోయిస్టుల నుంచి కూడా శాంతి చర్చలకు సిద్ధమే అనే ప్రకటనలు ఇవ్వడం, దానికి మావోయిస్టులు షరతులు పెట్టడం సాధారణం అయింది.

# గరీబోలు సైతం సన్నబియ్యం తినాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పేట సుధాకర్**

రాయపోల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఉచిత సన్న బియ్యం పథకంను రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను ప్రారంభించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ పాలనల్లో అనక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేడు అక్రమార్కుల దోపిడికి కళ్లెం వేసి పేదోని కడుపు నింపుతుండని. శ్రీమంతుడు తినే సన్నబియ్యం బువ్వను తెలంగాణ రాష్ట్రం లోని పేద వర్గాలకు తినిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు ఏదైనా పేదోళ్లకు ఒక గొప్ప సంక్షేమం అందాలి, నలుగురిలో గౌరవంగా ఉండాలి అంటే అది కాంగ్రెస్



ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని రేవంత్ రెడ్డి మరొకసారి చూపిస్తున్నారు. నేటి నుండి రాష్ట్రంలో మూడు కోట్ల 10 లక్షల రేషన్ కార్డు ఉన్నవాళ్లు అందరూ ఈ సన్న బియ్యం పొందబోతున్నారు. తెలంగాణ లోని తెల్ల రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరికి ఆరు కిల్లోల సన్నబియాని ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కిష్టయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పట్నం యాదగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ చందు కార్యకర్తలు గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**- రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ**

రాయపోల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి

ఈ నెల 27న హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తి లో జరిగే బి ఆర్ ఎస్ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభకు మండలం నుండి పెద్ద ఎత్తున తరలివెల్లి విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ,మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాలతో రాయపోల్ మండల కేంద్రంలోని మండల నాయకుల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం అంటేనే ఉద్యమాల గడ్డ అని, నాటి తెలంగాణ పోరాటం నుండి నేటివరకు అడుగడుగునా బిఆర్ఎస్ కు ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో,ప్రత్యేక రాష్ట్ర సాధనలో, తెలంగాణ అభివృద్ధిలో బిఆర్ఎస్ పార్టీ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. 25 ఏళ్ల పార్టీ ఆవిర్భావ వేడుకలు పండుగలా నిర్వహించాలని కోరారు. బహిరంగ సభకు పార్టీ శ్రేణులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.



బహిరంగ సభకు రాయపోల్ మండలం నుండి ప్రతి గ్రామం నుండి100 తరలి రావాలని అన్నారు. రాబోయే రోజుల్లో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి ,రాయపోల్ మండలం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వెంకట్ గౌడ్ ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, కల్లూరి శ్రీనివాస్ ,మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, నవీన్ గౌడ్ ,భార్గవ్ ,శ్రీధర్ ,మురళి గౌడ్ ,చింతకింది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచల కల్యాన కరపత్రాలు గోడ పత్రికలు ఆవిష్కరణ

**- రామకోటి రామరాజు ఆధ్యాత్మిక సేవలు అమోఘం**

**- భద్రాచలంకు గోటి తలంబ్రాలు అందించిన ఘనత గజ్వేల్ దే**

**- ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి**

రాయపోల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి

ఈ నెల 6తేదీన భద్రాచల దేవస్థానంలో కన్నుల పండుగగా జరిగే సీతారాముల కళ్యాణంకు సంబందించిన కరపత్రాలు, గోడ పత్రికలను శనివారం నాడు ప్రజ్ఞాపూర్ లోని త్రిశక్తి ఆలయంలో ఆవిష్కరించారు ఎఫ్డిసి మాజీ చైర్మన్ బూర్గుపల్లి ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ లోకకల్యానార్ధమే సీతారాముల కళ్యాణం జరుగుతుందన్నారు. రామకోటి రామరాజు గారు ఈ మద్యే భద్రాచల దేవస్థానానికి 250కిలోల గోటి తలంబ్రాలు అందించడం గజ్వేల్ కే గర్వకారణం అన్నారు. భద్రాచల దేవస్థానం వారు ప్రతి కార్యక్రమంలో రామకోటి రామరాజును బాగాస్వామిని చేయడం ఆయన రామభక్తికి నిదర్శనం అన్నారు. గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ




తెలంగాణ రాష్ట్రం అంత తిరిగి గోటి తలంబ్రాలను లక్షలాది భక్తులచే ఓలిపించి అందించడం రామకోటి రామరాజును మరో భక్త రామదాసుగా కీర్తించడం గజ్వేల్ కే గర్వకారణం అన్నారు. సామాజిక సమరసత రాష్ట్ర అధ్యక్షులు ఆకుల నరేష్ బాబు మాట్లాడుతూ రామనామం ఎంతో శక్తివంతమైనది అటువంటి రామ నామాన్ని ప్రతి భక్తునిచే లిఖింప జేయడం రామకోటి రామరాజు నిస్వార్ధ రామభక్తి అమోఘం అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిశక్తి దేవాలయం ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటి నుండి సీతారామస్వామి కళ్యాణోత్సవం

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

నేటి నుండి శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవం ప్రారంభం కానున్నట్లు ఆలయ ధర్మకర్త హరి ప్రసాద్ శర్మ తెలిపారు. ఈ జాతర ఉత్సవాలు 6,7,8 మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. 6న స్వామివారి కళ్యాణం,బండ్ల ఊరేగింపు,పల్లకి సేవ, 7న స్వామి వారి అభిషేకం,వ్రతాలు,8న చండీ మహాయాగం నిర్వహించబడుతుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు.



రాయపోల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి.

సంఘసంస్కర్త,స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు రాయపోల్ మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర్ర నర్సింలు, మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి,మాజీ సర్పంచ్ రామొల్ల స్వామి, గ్రామ అధ్యక్షులు తుడుం స్వామి, నాయకులు ప్రశాంత్, ఎల్లయ్య, ప్రకాష్, చంద్రం, నర్సింగ రావు, యాదగిరి, నర్సింలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరవలేనివి

**- ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి**




జగదేవపూర్: ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)

బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని ఏఎంసి చైర్మన్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రమైన జగదేవపూర్ లో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విగ్రహం ప్రతిష్టకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘ సంస్కర్త పోరాట యోధుడని దళిత హక్కుల కోసం స్వతంత్ర పోరాటం చేసిన సంఘసంస్కర్త అని తెలిపారు. నేటి యువత మహనీయుల చరిత్ర తెలుసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మహేందర్,, కరుణాకర్, నాగరాజు, దళిత ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో పేదలకు భరోసా

జగదేవపూర్,ఏప్రిల్05(ప్రజాజ్యోతి)

సీఎంఆర్ఎఫ్తో పేదల బతుకుల పై భరోసా కలుగుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి అన్నారు. జగదేవ పూర్ మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన గుండా నరేష్ ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్ లో వైద్య చికిత్స పొందారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా రూ. 35వేల రూపాయలు మంజూరయ్యాయి. శనివారం వర్గల్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కష్టకాలంలో పేదల కుటుంబాలకు భరోసా ఇవ్వడంతో పాటు మనోధైర్యం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రెడ్డి, నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి



పూడూర్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)

పూడూర్ మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లేష్ పటేల్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ సామాజిక సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అతని జీవితకాలంలో ఉప ప్రధానిగా కేంద్ర మంత్రి గా అనేక శాఖల పదవులు నిర్వహించి ప్రతిపక్ష నేతగా లోక్ సభ నేతగా దేశ ప్రజల కు అనేక సేవలకు అందించారని అన్నారు. 1908 న బీహార్ లోని చాంద్వా గ్రామంలో జన్మించారని తన చిన్న నాటి కాలం నుండి ఎన్నో కష్టాలను ఎదుర్కొని సామాజిక న్యాయం కోసం అన్నగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి ప్రజాస్వామ్య వాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏం జంగయ్య, బిజెపి నాయకులు నవీన్ జోషి పంతులు,జిల్లా కౌన్సిల్ నెంబర్ శ్రీశైలం,బూత్ అధ్యక్షులు సుభాన్, బిజెపి సీనియర్ నాయకులు బుచ్చన్న, జి రవీందర్, సుభాన్ రెడ్డి,జి శ్రీనివాస్, విజయ్ కుమార్, రాజు, గ్రామస్తులు తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి



యాలాల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా యాలాల మండలం దేవనూరు గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ భారత దేశానికి ఉప ప్రధానిగా పనిచేయడం జరిగిందని గుర్తు చేశారు అదేవిధంగా స్వతంత్ర పోరాటంలోపాల్గొనడం జరిగిందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి కాసిం ప్రవీణ్ కుమార్ మెట్లు కృష్ణ బందప్ప అమరేశ్వర్ నవీన్ కుమార్ జానీ రాజు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# ఎంపి నిధులతో సిసి రోడ్డు నిర్మాణం

పరిగి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)



వికారాబాద్ జిల్లా పరిగి మండలంలోని పోల్కంపల్లి గ్రామంలో శనివారం ఎంపీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారం భించారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి భీమయ్య ముది రాజ్, పోల్కంపల్లి బూత్ అధ్యక్షులు మల్లేష్, మాజీ బూత్ అధ్యక్షులు, హరీశ్వర్ రెడ్డి, వీరేషం మోహన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నవీన్ కుమార్, శ్రీకాంత్, రాఘవేందర్, గ్రామ బిజెపి నాయ కులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హరితసేన ఆధ్వర్యంలో మొక్కలునాటే కార్యక్రమం

జగదేవపూర్: ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి)



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఛాలెంజ్ లో భాగంగా గజ్వేల్ నియోజకవర్గ హరితసేన ఇంచార్జ్ మొగిలి అనిల్ రెడ్డి కుమారిడు వశిష్ట రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జగదేవ్ పూర్ మండలంలోని అలిరాజ్ పేట్ గ్రామంలో తన నివాసపరిదిలో మొక్కలు నాటడం జరిగింది. సిద్దిపేట జిల్లా హరితసేన అధ్యక్షులు చెప్యాల రాజేశ్వర్ రావు బాబు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ప్రతి ఒక్కరు రేపటి తరాల కోసం మొక్కలు నాటాలని పిలుపునివ్వడం జరిగింది. అనిల్ మాట్లాడుతూ హరితసేన లో భాగంగా మా కుమారిడి పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. రేపటి తరాలకు ఆస్తులు ఇచ్చిన, ఇవ్వకపోయినా మంచి ప్రకృతి ని, పచ్చని చెట్లను ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఆక్సీజన్ కావాలన్న, పక్షులు, జంతువులు బ్రతకాలన్న మొక్కలు పెంచాల్సిన అవసరం ఉంది. ఇంతటి గొప్ప కార్యక్రమం లో మాకు అవకాశం కల్పించిన సంతోష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలకిషన్, కర్రె తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, బాపు రెడ్డి, ఎర్రవల్లి శేఖర్, పెద్దల కరుణాకర్ రెడ్డి, ఏసుగుల సత్తిరెడ్డి, మొగిలి లోకేష్ రెడ్డి ,మొగిలి లక్ష్మి,భీమరి మహేష్, సుధాకర్, పండుగ వెంకట్, మాచన్న గారి మధుసూదన్ రెడ్డి,ధ్యాప కరుణాకర్, మాజీ ఎంపీటీసీ మొగిలి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోహెడ మండల అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా తలారి నర్సయ్య ఏకగ్రీవ ఎన్నిక

కోహెడ, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):



కోహెడ మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం భవనంలో సమావేశం నిర్వహించారు. సంఘం మండల అధ్యక్షుడు వేల్పుల జాన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డా. బీ.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీకి కన్వీనర్‌గా తలారి నర్సయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ సమావేశానికి మాజీ జడ్పీటీసీ పొన్నాల లక్ష్మణ్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు ఎత్తి పద్మయ్య, మాజీ సర్పంచ్ మంద రాజయ్య, బందెల బాలకిషన్, మాజీ వార్డు సభ్యులు ర్యాగటి బాబు, వేల్పుల వెంకట స్వామి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కమిటీ పదవుల్లో బందెల రాజమౌళి ప్రధాన కార్యదర్శిగా, వేల్పుల జయ శంకర్ కో కన్వీనర్‌గా, ర్యాగటి బాబు కోశాధికారిగా, మంద మల్లేశం ప్రచార కార్యదర్శిగా, కార్యవర్గ సభ్యులుగా కొంకటి చంద్రయ్య, పొన్నాల చంద్రమౌళి, వేల్పుల మహేష్, కేడెం రాజు, వేల్పుల శ్రీకాంత్, పొన్నాల అజయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, డా. బీ.ఆర్. అంబేద్కర్ సమాజానికి చూపిన దిశ యువతకు మార్గదర్శకం. ఆయన ఆకాంక్షించిన సమానత్వం, న్యాయం, స్వాతంత్ర్యం వంటి విలువలను ప్రతిఫలించేలా జయంతి కార్యక్రమాలు జరగాలి,అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మంద రవీందర్, మరాఠి శ్రీనివాస్, చుక్క ఎల్లయ్య, వేల్పుల శ్రీకాంత్, వేల్పుల మహేష్, పొన్నాల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

– లిరాజానెల్లి ఫ్రెండ్స్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో

జహీరాబాద్, ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )



జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని కోహిర్ మండలం రాజానెల్లి గ్రామంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. భారతదేశ మాజీ ఉప ప్రధానీ మంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఫ్రెండ్స్ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ ప్రెసిడెంట్, డీ.ధనరాజ్ మాట్లాడుతూ. బాబు జగ్జీవన్ రామ్ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. స్వాతంత్ర్యోద్యమ నేత, సంస్కరణవాది బాబూ జగ్జీవన్ రామ్ అని, పేదలు, శ్రామికులు, సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకో వాలన్నారు. పేద దళిత కుటుంబంలో పుట్టి దళితుల హక్కుల సాధనకు అవిరామ కృషి చేసిన సంఘ సంస్కర్త, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి అణగారిన ప్రజలకు సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది అన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు , నేటి యువత ఆయన అడుగుజాడలలో నడవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో డి. ధనరాజ్ యూత్ ప్రెసిడెంట్ ధనరాజ్, మధుకర్, బాగప్ప, ఏవన్ గోల నర్సింలు, గోల సురేష్., హ్బ్రహం, మెషె, పి.లక్ష్మణ్ చింటూ, సంగన, ఈశ్వర్, కజమియా, ఉపరి వినయ్, జ్యోత్, నాగప్ప పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుడు డా.బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు

– మల్గి గ్రామ తాజా బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ

జహీరాబాద్, ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )



స్వాతంత్ర్య సమర యోధులుగా, సంఘ సంస్కర్తగా, రాజకీయవేత్తగా సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం భారతదేశ సమగ్రాభివృద్ధికి పునాదులు వేసిన వైతాళికుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ దళిత జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు అలుపెరుగని కృషి చేసిన గొప్ప నాయకులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మల్గి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన మల్గి మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ కురుమ వారితో పాటు మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి యువ నాయకులు సిద్దూ ఉమేష్ గౌడ్ సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# కౌడిపల్లిలో ఘనంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

**- టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సారా రామా గౌడ్**

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్ 5**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి శనివారం నాడు మండల కేంద్రమైన కౌడిపల్లి లో టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేసి అనంతరం హాస్పిటల్ ఆవరణలో కేకు కట్ చేసి సంబరాలు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రిగా ఎమ్మెల్యేగా సునీత లక్ష్మారెడ్డి నర్సాపూర్ నియోజకవర్గంలో ఏనలేని సేవలు చేసిన గొప్ప నాయకు రాలని కొనియాడారు ప్రజా సమస్యలపై ఎప్పుడు పరితపించే జన నాయకురాలు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆయురారోగ్యాలతో సుఖశాం తులతో ఉంటూ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసమే అహర్నిశలు సేవలు అందించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పీ రాజు నాయక్ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా మాజీ సి డి సి చైర్మన్ దుర్గా రెడ్డి మాజీ సర్పంచులు మైపాల్ రెడ్డి ఎల్లం సాయిలు ఎస్సీ సెల్



అధ్యక్షుడు గోర్లల్ల శివ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్ యువ నాయకుడు పోల నవీన్ సందీప్ మైయిబు సోషల్ మీడియా ప్రతాప్ గౌడ్ రవి సాగర్ నవీన్ మల్లేశం ఆంజనేయులు నాయకులు అమర్ సింగ్ నరహరి దుర్గా రెడ్డి కిషోర్ గౌడ్ పురుషోత్తం గౌరీ రెడ్డి సుధాకర్ మాణిక్య రెడ్డి కొండల్ రెడ్డి తీగల శంకర్ సంగప్ప మధు గౌడ్ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్ రిమాండ్‌కు తరలించిన పోలీసులు





**- రూ 6వేల కోసం ప్రాణం తీశారు**

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి**

**- డీఎస్పీ బాలకృష్ణారెడ్డి**

**తాండూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి :**

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో గుర్తు తెలియని మహిళ శవంలభ్యమైన కేసులో ఇద్దరు నేరస్తులను పట్టుకుని రిమాండ్‌కు తరలించారు. శనివారం రోజు తాండూరు డి.ఎస్.పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈనెల 2న పెద్దేముల్ మండల కేంద్రానికి సమీపంలో గల నాలాలో యశోద అనే మహిళను హత్య చేసిన ఇద్దరు వ్యక్తులు తప్పించుకు తిరిగే క్రమంలో తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి రూరల్ సిఐ నగేష్‌ల నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి కేసును చేదించి నట్లు ఎస్పీ నారాయణ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నేరస్తురాలు అనితకు ఇవ్వవలసిన ఆరువేల కోసమే ఈ హత్యకు పాల్పడి నట్లు పోలీసులు నిర్ధారించారు. పెదేముల్ పంచాయతీ కార్యదర్శి లాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పెద్దేముల్ పోలీసులు దర్యాప్తులో భాగంగా మృతురాలికి సంబంధించిన ఫోటో, ఆమె చేతిపై పచ్చ బొట్టుతో ఉన్న యశోద అనే గుర్తింపు ఆధారంగా సోషల్ మీడియా,పత్రికలలో వచ్చిన ఆధారాల మేరకు మృతురాలి పెద్ద కుమారుడు అశోక్ అనే వ్యక్తి గుర్తుపట్టినట్లు చెప్పారు. తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచిన శవాన్ని చూసిన ఆమె కుమారుడు మృతి చెందింది తన తల్లి ఈర్లపల్లి యశోద అని బొంరాసపేట్ మండల ం చౌదర్ పల్లి గ్రామానికి చెందినదిగా పోలీసులకు తెలపడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు ప్రకటించారు. మృతురాలు యశోద పరిగి పట్టణ కేంద్రంలో కూలీ పనులు చేసుకుని జీవనం సాగించే క్రమంలో పరిగి మండలం రాంరెడ్డి పల్లి తండాకు చెందిన అనిత, దోమ మండలం ఊట్పల్లి గ్రామానికి చెందిన గోపాల్‌లతో కలిసి కొంత కాలం క్రితం మాట్లాడినట్లు వచ్చిన సమాచారాన్ని సేకరించిన పోలీసులు వారిద్దరిని అదుపులోకి తీసుకుని విచారించ డంతో అసలు విషయం బయట పడిందని చెప్పారు.హత్యకు పాల్పడిన నిందితులలో ఏ1 నేరస్తుడు బోలా గోపాల్, ఏ2 నేరస్తు రాలిగా ఉన్న పాల్య అనిత ను విచారించగా ఇద్దరూ కలసి చేసిన నేరాన్ని అంగీకరించారని చెప్పారు. మృతురాలు యశోద, ఏ 2 నేరస్తు రాలు అనిత నుంచి కొంత కాలం క్రితం రూ 6వేల రూపాయలు చేతి బదులుగా తీసుకొని ఎన్నిసార్లు అడిగినా తిరిగి ఇవ్వనందున తన డబ్బులు వసూలు చేసుకునేందుకు, తనతో అక్రమ సంబంధం ఉన్న ఏ 1 నేరస్తుడు గోపాల్ ని సహాయంతో హత్య చేసినట్లు చెప్పారు. ఇద్దరు నేరస్తుల వద్ద నుండి వెండి కడియాలు ముక్కు పుడకలు,ఓ సెల్ ఫోన్, బంగారు నల్లపూసల దండను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వివరించారు. ఇట్టి కేసులో కీలకంగా పని చేసిన డీఎస్పీ , సీఐ, ఎస్ఐ, పోలీసు సిబ్బందిని ఎస్పీ నారాయణ రెడ్డి అభినందించారు.

# బషీరాబాద్ మండలంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**బషీరాబాద్ ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండల కేంద్రంలో శనివారం రోజు ఎమ్మార్పీఎస్ భవనం నందు భారతదేశ మాజీ ప్రధాని స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ, మండల ఎంఆర్పీఎస్ కమిటీ అధ్యక్షుడు నర్సింలు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళి అర్పించారు, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కృష్ణ, మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు కొనిగేరి నర్సింలు, రాధాకృష్ణ, మాట్లాడుతూ పేదల పెన్నిధి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రం చంద్వా గ్రామంలో జన్మించారు, వీరు చదువుకున్న బాల్యంలోనే పాఠశాలల్లోని కుండలో నీళ్లు తాగనీయకుండా తోటి విద్యార్థులు కుల వివక్ష చూపారు. దానికి వ్యతిరేకత కుల వివక్షకు ఎంతో పోరాడాడని అన్నారు. చిన్న వయసులోనే ఆయన మంత్రి పదవి కావడం, జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తర్వాత బాబు జగ్జీవన్ రామ్ రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ వచ్చారని సూచించారు. 50 ఏళ్ల పాటు పార్లమెంట్ సభ్యుడిగా, 33 సంవత్సరాలు మంత్రిగా అనేక శాఖలు నిర్వహించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు ఆకలితో ఏ ఒక్కరు మరుణించ కూడదని శపథం చేసిన అందరికీ అన్నం పెట్టిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, అంజిలప్ప, భీమప్ప, గోపాల్, రాజు యాదప్ప, మహాదేవప్ప, బసప్ప, శ్రీశైలం, మహాదేవప్ప, రాజు, విజయ్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది

**- ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు నేరుగా ప్రజలకే అందుతాయి**



**యాలాల్ ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి**

వికారాబాద్ జిల్లా యాలాల మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఏ భీమయ్య రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పని చేయడం జరుగు తుందని అన్నారుగత ప్రభుత్వాలు 10 సంవత్సరాల్లో చేయని సంక్షేమ కార్యక్రమాలు 15 నెలల్లోనే చేపట్టడం జరిగిందని అన్నారుఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి బలిజ వీరభద్రం పోరాడి జగదీష్ రమేష్ కొత్త ఇంటి నరసింహులు కురవ రాములు వంగ వెంకట్ రెడ్డిసుర్క శ్రీధర్ లడ్డ లక్ష్మప్ప మహిళలు పాల్గొన్నారు

# పేకాట స్థావరంపై పోలీసులు దాడులు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):**

ఊట్కూర్ మండల శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి ఆరుగురు పై కేసు నమోదు చేశారు. శని వారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూరు మండల శివారులో కొంతమంది డబ్బులు పందెంగా పెట్టుకొని పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం రావడంతో టాస్క్ ఫోర్స్, ఊట్కూరు పోలీసులు సంయుక్తంగా పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 7700 రూపాయల నగదు 6 సెల్ ఫోన్లు, 3 బైక్‌లు, పేక ముక్కలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిం దని ఊట్కూర్ ఎస్సై కృష్ణంరాజు తెలిపారు.

# విద్యుత్ సమస్యను పరిష్కరించిన పరిగి ఎమ్మెల్యే

- కృతజ్ఞతలు తెలిపిన పూడూరు మండల్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహిన్ పాషా



పూడూర్ 05 ( ప్రజా జ్యోతి)

పూడూరు మండల కేంద్రంలోని కీరవెల్లి గ్రామంలో గత 15 రోజుల నుండి విద్యుత్ సరపరలో హై వోల్టేజ్ ఉండడం వల్ల ట్రాన్సుఫ్మర్ కాలిపోవడం జరిగింది. ఈ విషయం పూడూర్ మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ మోహిన్ పాషా పరిగి ఎమ్మెల్యే రామ్మో హన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. కేరవెల్లి గ్రామంలో ప్రజలు 15 రోజుల నుండి అంధకారంలో నివసిస్తున్నారని ఎమ్మెల్యే గారితో చెప్పడం జరిగింది.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఏఈ తోని మాట్లాడి నూతన ట్రాన్సుఫ్మర్ ఏర్పాటు చేయాలని కొనడంతో ఏఈ తక్షణమే స్పందించి నూతన ట్రాన్సుఫ్మర్ ఏర్పాటు చేయడం జరిగింది. మళ్లీ విద్యుత్ సమస్య రాకూడదని ఏఈ తో ఫోన్లో మాట్లాడడం జరిగింది. నూతన ట్రాన్సుఫ్మర్ ఏర్పాటుతో గ్రామ స్తులు ప్రజలు ఎమ్మెల్యే రామ్మో హన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలి పారు. అలాగే గ్రామంలో ఏ సమస్య వచ్చినా నేను ఉన్న అనే విషయం నా దృష్టికి తీసుకువస్తే ఖచ్చితంగా పరిష్కరి స్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## నేడు సీతారాముల కల్యాణం జిల్లావ్యాప్తంగా ఆలయాలు ముసంవరించిస్తాబు.



- పందిళ్ళు,మండపాల ఏర్పాటు.
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు

నర్వ ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి :

ప్రతి సంవత్సరం చైత్ర మాసం శుక్లపక్షం నవమి నాడు శ్రీరాముడు జన్మించిన రోజునే దేశవ్యాప్తంగా శ్రీ రామ నవమి పండగను నిర్వహి స్తారు. రావణుడ్ని తిరిగి అయోధ్యకు చేరుకున్న రోజు కూడా ఇదే. సీతారాముల కల్యాణాన్ని నవమి రోజునే నిర్వహిస్తారు. మరుసటి రోజు శ్రీ రామ పట్టాభిషేక మహోత్సవం జరుగుతుంది. శ్రీరామ నవమి పురస్కరించుకుని గ్రామాల్లోని రామాలయాలను, ఇతర ఆలయాలను రంగురంగు విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయాల్లో రెండు రోజు లుగా వివిధ కార్యక్రమాలతో పాటు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాల




తయారీ చేపట్టారు.

శ్రీరామనవమికి ముస్తాబైన దేవాలయాలు.......

అఖిలాండ కోటి బ్రహ్మండనాయకుడు శ్రీరామచంద్రుడి కల్యాణం సందర్భంగా రామాలయాలను ముస్తాబు చేశారు. నర్వ మండల కేంద్రములోని రామాలయం తోపాటు మండల పరిధి రాయికోడ్, పాతర్చేడ్, ఉందే కోడ్ లంకాల, రాంపూర్, యాంకీ, జంగం రెడ్డి పల్లి, కల్వాల, పెద్ద కడుమూర్ తదితర గ్రామాల్లోని హనుమాన్ దేవాలయాల ను అందంగా అలంకరించారు. ఆదివారం సీతారాముల కల్యాణ ఉత్సవాల ను వైభవంగా నిర్వహించనున్నారు. నర్వ మండల కేంద్రం లోని రామాలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. సీతారాముల కల్యాణానికి భక్తులు హాజరై జయప్రదం చేయాలని నిర్వాహకులు,ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# సీతారాముల కళ్యాణ మహోత్సవ ఆహ్వానం:జి.వీరారెడ్డి



నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్05:

నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం జరుగుతుందని మాజీ కోస్గి మార్కెట్ కమిటీ చెర్మాన్ వీరారెడ్డి మాట్లాడుతూ మండల గ్రామ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీరామనవమి సందర్భంగా హనుమాన్ దీక్ష భక్త బృందం వీణ వాయిద్యాలతో పచ్చని మామిడాకుల తోరణాల మధ్య వేదమంత్రాల తో శ్రీ సీతా రాముల వారి కళ్యాణం కన్నుల పండగగా ఘనంగా జరుగుతుంది అన్నారు.ఇట్టి దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారినీ దర్శించుకొని ఆశీర్వాదం తీసుకోగలరని కోరారు.శ్రీరామ వివాహ మహోత్సవం – శుభ ఆహ్వానం శుభం భవతు!అత్యంత భక్తి శ్రద్ధలతో, భగవంతుడు శ్రీరాముని మరియు జగన్మాత సీతాదేవి యొక్క దివ్య వివాహ మహోత్సవాన్ని ఖాజీపూర్‌లో జరుపుకుంటున్నందుకు మేము ఎంతో సంతోషి స్తున్నాము అన్నారు. ఈ శుభ సందర్భంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, శ్రీ సీతా రాముల ఆశీస్సులు పొందాలని కోరారు.ప్రజలకు భక్తులకు భోజన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.తేదీ: 06.04.2025 సమయం :ఉదయం.11.05 ని.లకు స్థలం:ఖాజీపూర్‌లోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం దగ్గర.

## రేనట్ల దర్శన్ గౌడ గౌడకుల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శిగా ఎన్నిక

మొయినాబాద్ ఏప్రిల్ 05 ( ప్రజా జ్యోతి )




గౌడ కుల అభివృద్ధికి గౌడలంతా ఐక్యతతో కృషి చేయాలని గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు నక్క కృష్ణగౌడ్ అన్నారు. మొయినాబాద్కు చెందిన రేనట్ల దర్శన్ గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా శనివారం నగరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. గౌడ సదస్సులు నిర్వహించి అందరినీ ఏకం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా దర్శన్ గౌడ్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని.. గౌడ కుల అభివృద్ధి. ఐక్యతకోసం పనిచేస్తానని చెప్పారు. కార్యక్రమంలో గౌడ కుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు రేనట్ల మల్లేష్ గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నర్సింహ్మగౌడ్, మండల అధ్యక్షుడు అంజయ్యగౌడ్, నాయకులు సతీష్ గౌడ్, శ్రీకాంత్గౌడ్, నర్సింహ్మగౌడ్, లావణ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

- డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి
- హనుమాన్ దేవాలయ నిర్మాణానికి రెండు లక్షల విరాళం అందజేసిన కృష్ణారెడ్డి



చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):

ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకొని ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని తంగడ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమన్ దేవాలయం నిర్మాణం కోసం డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి 2 లక్షల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అల వర్చు కోవాలన్నారు. భక్తి భావంతో మెలగాలని సూచించారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్ పిలుపునిచ్చారు. విరాళం అందజేసిన కృష్ణారెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ రాములు, చెంద్రయ్య గౌడ్, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,మల్ రెడ్డి, యాదయ్య గౌడ్, రవి, నర్సిరెడ్డి, నారాయణ,కృష్ణ, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిన్నమంగళారం గ్రామంలో జాగ్జీవన్ రామ్ జయంతి



మొయినాబాద్ ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి )

మొయినాబాద్ మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామంలో అబేడ్కర్ సంఘం ఆద్వర్యంలో భారత తొలి ఉపప్రధాని గౌరవ శ్రీ డాక్టర్ బాబూ జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ విష్ణు గౌడ్ మాట్లాడుతూ అనగారిన వర్గాల అభ్యున్నతి కొరకు అలుపెరుగని పోరాటం చేసిన పోరాట యోధుడు స్వాతంత్ర సమర యోధుడని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అదేవిదంగా ఆయన గొప్ప సంఘ సంస్కర్త, గొప్ప రాజకీయా నేత, పోలిటికల్ కింగ్ మేకర్ గా పేరు ప్రఖ్యాతలు పొందిన బడుగు బలహీనవర్గాల ఆశ జ్యోతి, సమ సమాజ స్థాపన కొరకు తన వంతు కృషి చేసి ప్రపంచ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మహనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ బట్టు మల్లేష్, గ్రామ పెద్దలు బ్యాగరి రాములు,బొర్ర శంకర్, నాగులపల్లి, రాములు, గడ్డమీద విష్ణు గౌడ్, పులగూర్ల గోపాల్ రెడ్డి,ముటుపూరి వెంకటేష్, తలారి రాజు, గన్నెపాగ నర్సింగ్ రావు, ఆవిషిపేట్ అంజనేయులు గౌడ్, బొర్ర రాజు, నడిమింటి రత్నం,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చేగూరి రాజు, ఉపాధ్యక్షులు గన్నెపాగ ప్రసాద్, ట్రెజరర్ తలారి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గన్నెపాగ శేఖర్ గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మద్దూర్ మండల 3వ అంబేద్కర్ జాతర నూతన కమిటీ ఎన్నిక

**- 16న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగే అంబేద్కర్ జాతరను విజయవంతం చేయాలి:దుబాయ్ కృష్ణ**

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్05:**

నారాయణపేట జిల్లా మద్దూరు మండల అంబేద్కర్ జాతర నూతన మండల కమిటీ ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జాతర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దుబాయ్ కృష్ణ మీడియాతో మాట్లాడుతూ. మద్దూర్ మండల అభివృద్ధిలో అంబేద్కర్ యువజన సంఘం కృషి ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం మరియు అంబేద్కర్ జాతర అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని తెలిపారు. అందుకు మండల గ్రామ ప్రజల, సంఘం సభ్యుల సహకారం అందించాలని కోరారు. తేదీ. 16 న నారాయణపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ జాతరకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.అంబేద్కర్ జాతర మండలం కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వ్యవస్థాపక కమిటీకి, ప్రస్తుత అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు,మండల గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల అంబేద్కర్ జాతర నూతన కమిటీ గౌరవ అద్యక్షులు: టి.దాసు, అధ్యక్షులు



దుబాయ్ కృష్ణ, ఉపాధ్యక్షులు :యం.ప్రవీణ్ కుమార్ మద్దూర్, ఎన్.మణికంఠ చెన్నార్, జే.సంజీవ్ (సన్నీ)- మద్దూర్, ప్రధాన కార్యదర్శి :కృష్ణ ఖాజీపూర్, వర్కింగ్ ప్రసిడెంట్:పొన్నయ్య,రాజు,దోరే పల్లి, కోశాధికారి: జె.బాలరాజ్,విజయ్ కుమార్, సమాయ కార్యదర్శి:చెన్నప్ప చెన్నార్, భీంరాజ్-ఖాజీపూర్,ప్రచార కార్యదర్శి:సి.మోహన్,ఎన్. శేఖర్, ఇంగేష్, కేశవులు, సలహా దారులు: జె.నాగరాజ్, సాయిలు ఖాజీపూర్, హన్మంతు పల్లెర్ల, సోషల్ మిడియం విభాగం:డి.కృష్ణ, వంశీ ,నరేష్ ,చింటూ పాల్గొన్నారు.

# సమ సమాజ దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్






**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి ఏప్రిల్ 05:**

సమ సమాజ దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్ లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో పాటు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ముఖ్య అతిథిలుగా హాజరై జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడిగా, ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సమ సమాజ దార్శనికుడిగా జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మహోన్నతమైనవని కొనియాడారు. చిన్న నాటి నుంచే వివక్షను ఎదుర్కొన్న ఆయన కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని ఆమె చెప్పారు. దేశ స్వయంపాలనలో కేబినెట్ మంత్రిగా కార్మిక శాఖలో అనేక సంస్కరణలను తీసుకొచ్చారని కితాబు నిచ్చారు. దేశ రక్షణ, వ్యవసాయం, టెలి కమ్యూనికేషన్స్ శాఖలకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని చెప్పారు. ఉప ప్రధానిగా దేశానికి ఎంతో సేవ చేశారని అన్నారు. జాతి కోసం వారు చేసిన సేవలకు దర్పణంగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస పథకాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ అంటరానితనం, కులం పేరుతో కొనసాగుతున్న సామాజిక వివక్ష సంపూర్ణంగా సమసిపోయే దిశగా మనందరం పని చేసినప్పుడే బాబు జగ్జీవన్ రామ్‌కు ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని ఆయన చెప్పారు. దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఉమాపతి, డి.ఎస్.పి నల్లపు లింగయ్య, డిఆర్డిఏ మొగులప్ప,డీ పిఆర్ ఓ ఎం.ఏ రషీద్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి అబ్దుల్ ఖలీల్, ఏ ఓ జాన్ సుధాకర్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు, దళిత సంఘాల నాయకులు మహేష్, శరణప్ప, రమేష్, వెంకటేష్, సత్యనారాయణ, సూర్యకాంత్, గడ్డం కృష్ణయ్య, వసతి గృహాల వార్డెన్లు,కలెక్టరేట్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలు కొనసాగించాలి ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు చెదురువల్లి శ్రీశైలం

**కల్వకుర్తి, ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి):**

మహనీయుల ఆశయాలను కొనసాగించాలని ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు చెదురవెల్లి శ్రీశైలం అన్నారు. శనివారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో భారతదేశ మాజీ ఉప ప్రధాని, మాజీ కార్మిక శాఖ మంత్రిదబాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించు కొని అంబేద్కర్ ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది భారతదేశానికి వారు చేసిన సేవలను స్మరించుకుంటూ భవిష్యత్ తరాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వట్టేపు బాలయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్, మాజీ ఉపసర్పంచ్ రంగయ్య, రేషన్ డీలర్ మార్గాల రవి,మాజీ వార్డు సభ్యులువెంకటయ్య,కృష్ణయ్య, లింగం, భాస్కర్, రామానుజన్ మాజీ అధ్యక్షులు, యువజన సంఘం సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యం తో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన బాధితులకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/-,ల సీఎం సహాయనిధి నుండి (సీఎంర్ఫ్) ని మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి . బాచుపల్లి వాసులు కసి బాల రాజు - రూ . 60,000/-, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాసులు కొమరమ్మా యాదవ్ శనిగల రూ .-60,000/-,రమేశ్వరపు వెంకట సూర్య కుమారి రూ . -60,00/-, టేకుముడి శాంతి ప్రియ - రూ . 60,000/-, 125 డివిజన్ వాసులు సంభోజు మురళి చారి రూ -60,000/- , రాముని విజయ రూ -40,000/-, నర్సింహా రెడ్డి రూ - 47,500/-, 126 డివిజన్ వాసులు దుక్కిపాటి కరుణాకర్ రావు రూ .60,000/-,127 డివిజన్ వాసులు నమ మంజుల రూ . 23,500/-, సూరారం మొహమ్మద్ నూర్ధన్ 14,000/-, పట్ల రాజి రెడ్డి రూ. 60,000/- సీఎంర్ఫ్ మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, బోయిని వెంకటేష్, కోలన్ జీవన్ రెడ్డి, అంజాద్, 125 డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, గఫ్ఫార్, అజయ్, అమీర్ అలీ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఔటర్ రింగు రోడ్డు పై మినీ వ్యాన్ బోల్తా ఇద్దరికీ తీవ్ర గాయాలు



**కీసర/ఏప్రిల్/05(ప్రజా జ్యోతి)**

కీసర పోలీస్ స్టేషన్ పరిధి యాద్గార్ పల్లి గ్రామ శివారు ఔటర్ రింగు రోడ్డు పై టైర్ పేలి పల్టీ కొట్టిన టాటా ఇషీషు మినీ వాహనం పెరుగు ప్యాకిట్లలోడ్ తో హయత్ నగర్ నుండి శామీర్ పేట్ వస్తున్న క్రమంలో టైర్ పేలి డివైడర్‌ను ఢీ కొట్టిన ప్రమాదంలో డ్రైవర్ మహేష్ మరొకరు వాహనంలో ఉన్న నూర్ ఆలం ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. పెరుగు ప్యాకెట్ల కోసం ఎగబడిన వాహన దారులు సమాచారం అందుకున్న పోలీసులు గాయాలైన ఇద్దరినీ 108 లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విద్యార్థులకు ఇష్టమైన రంగంలోనే రాణించే విధంగా తల్లి తండ్రులు ప్రోత్సహించాలి

**– మాజీ కౌన్సిలర్ అనిత సుధాకర్ రెడ్డి**



కీసర/ఏప్రిల్/05(ప్రజా జ్యోతి)

నాగారం మున్సిపాలిటీ ఎస్వి నగర్ కాలనీ రోడ్ నెంబర్ – 5 లో గల అను పబ్లిక్ స్కూల్ లో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను స్థానిక మాజీ కౌన్సిలర్ కోమిరెడ్డి అనిత సుధాకర్ రెడ్డి, 7వ వార్డు మాజీ కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయులు గౌడ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులు రూపొందించిన సాంకేతిక ప్రదర్శన ప్రతిభకు ముగ్దరాలు అయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పిల్లల ప్రతిభ ను గుర్తించి వారికీ ఇష్టమైన రంగంలో రానించే విధంగా విద్యార్థుల తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల కుమారి, టీచర్స్ శ్రీ సుధా, అపర్ణ,దుర్గా భవాని,కుమారి,కిరణ్ సింగ్,విజయ దుర్గా, మాధవి,సరోజినీ, శిరీష,అనిత,కరుణ, మాధవి,సారిక,వర్ధిని, రత్నకుమారి,రజని,శ్వేతా,స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ తో విద్యుత్ ఛార్జిలు ఆదా: శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






శేరిలింగంపల్లి,ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):

సోలార్ ద్వారా సౌర శక్తిని వినియోగిస్తే భూమిపై కర్బన ఉద్గారాలు తగ్గుతాయని, దానివల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ధూబే కాలనీ బాలాజీ నెస్ట్ అపార్ట్మెంట్లో 8 లక్షల 40 వేల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన 14 కే వి రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... సహజ వనరు లను ఉపయోగించుకోవడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. తగ్గిపోతున్న వనరుల తరుణంలో సహజ సిద్ధమైన సౌర శక్తిని వాడుకుని సద్వినియోగం చేసుకుంటూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు 14 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన బాలాజీ నెస్ట్ అపార్ట్మెంట్ అసోసియేషన్ వారిని కార్పొరేటర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, సురేష్, బాలాజీ నెస్ట్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు ఆంజనేయులు యాదవ్, విజయ్ భాస్కర్, విజయ్ కుమార్, కిరణ్,మురళి, దేవేందర్, ఝాన్సీ, జాషువ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):

భారత దేశ ఉప ప్రధానిగా సేవలందించి అనేక శాఖలకు క్యాబినెట్ హోదాలో మంత్రివర్గంలో పనిచేసి భారత కార్మిక చట్టాలు రూపకల్పన వాటి ప్రయోజనాలు పొందడంలో కార్మిక వర్గంకు చేసిన కృషిని ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ గారి సేవలను పలువురు కొనియాడడం జరిగింది. శనివారం నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్‌లో బాబు జగ్జీవన్ రామ్ సంఘం మక్తల్ వారి ఆధ్వర్యంలో మహా నీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 117 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ బాబు జగ్జీవన్ రామ్ సంఘం సభ్యులు, వివిధ పార్టీలకు చెందిన రాజకీయ ప్రముఖులు డాక్టర్ బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ఇతర శాఖలకు వన్నె తీసు కొచ్చి అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రాం అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ పార్లమెంటరీ వ్యవస్థ లో ఉప ప్రధానిగా సేవలో అందించడంతో పాటు పార్లమెంటు చరిత్రలో 30సంవత్సరాల ప్రజా క్షేత్రంలో సుదీర్ఘమైన సేవలు అందించడం జాతికి వన్నె తీసుకురావడం అని పునరుద్ఘాటించారు. డాక్టర్ విశారదన్ మహా రాజ్ బాబు జగ్జీవన్ రామ్ ఆలోచనలకు అనుగుణంగా రాజ్యాధికార ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నారని అందరు తోడ్పాటు అందించాలని



కోరారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు జుట్ల శంకర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కరెమ్ కురుమయ్య, బిఆర్ఎస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చిన్న హనుమంతు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాజుల ఆశి రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి,మక్తల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ విష్ణువర్ధన్ రెడ్డి, అంబేద్కర్ యువ సంఘం మాజీ అధ్యక్షులు జె.నర్సిములు, స్ఫూర్తి ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జుట్ల సుదర్శన్ కుమార్, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జుట్ల సాగర్, అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గం మరియు ఉపాధ్యక్షులు ఎలిగండ్ల బాలప్ప, కచ్వార్ రాజు, బండారి బాలు, సహాయ కార్యదర్శి సదిరేపల్లి దినేష్, సుధాకర్ రెడ్డి, బాబు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**– చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత పార్ల మెంటులో 40సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా, ఉప ప్రధానిగా వారు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఆయన రాజకీయ జీవితం నేటి యువతకు ఆదర్శం అన్నారు. కులమతాలకు అతీతంగా సమాజ సేవకు కృషి చేసిన మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలను అన్ని కులాల వారు అన్ని మతాలవారు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలకు ఆ మహనీయుని జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డిసిసి



ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, వైస్ చైర్మన్ రాములు, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మర్పల్లి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ మంగళి యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ, ప్రకాష్, బొప్పి శ్రీనివాస్, మాణిక్యం, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులు వాడేలా రైతులకు అవగాహన

**– కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

శంకర్ పల్లి ఏప్రిల్ 5( ప్రజా జ్యోతి)

స్థానిక విత్తనమే ప్రధానంగా వ్యవసాయంలో వచ్చే సమ్ముల మార్పులతో పాటు సేంద్రియ ఎరువులు వాడేలా రైతులకు అవగాహన కల్పించాలని కేంద్ర మంత్రి అన్నారు. శనివారం నాడు శంకరపల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని బద్దం సురేందర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకృతి సేంద్రీయ రైతు సమ్మేళనం రెండవ రోజు సందర్భంగా ఫంక్షన్ హాల్ సమీపంలోని రైతు అవసరమైన పరికరాలను ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేలు యాదయ్య, సుజనా చౌదరిలతో కలిసి కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవ సాయంలో శాస్త్రీయంగా ఆర్గానిక్ పద్ధతులు అవలంబించాలని తెలిపారు. ఆధునిక పద్ధతిలో ముందుకు సాగుతూ ఉత్పత్తి చేసే విధంగా యువకులు ముందుకు రావాలని చెప్పారు. వ్యవసాయానికి డిగ్రీ పట్టాలు అవసరం లేదని చదువు లేని వారు కూడా సేంద్రియ వ్యవసాయం చేసి అభివృద్ధి చెందవచ్చని సూచించారు. ప్రతి రైతు సేంద్రియ వ్యవసాయం దిశగా అడుగు వేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు రసాయన ఎరువులు వాడకం పెరిగిపోవడంతో



భూసారం దెబ్బతింటుందని భూమి ఆరోగ్యాన్ని కాపాడడానికి మన పూర్వీకులు ఆచరించిన ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో అనుసరించాలని వివరించారు ప్రకృతి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఏకలవ్య ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీ యమన్నారు. రసాయనిక ఎరువులు వాడటం క్యాన్సర్, లివర్ వంటి రోగాలు ఉత్పన్నం అవుతున్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామీణ వికాస్ ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు, స్థానిక నాయకులు వివిధ ప్రాంతాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కచ్చన్న లక్ష్మారెడ్డి

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



కొత్తపేట పద్మావతి కల్యాణ మండపం నందు జై బాపు జై భీమ్, జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమంని ఆర్. కె పురం, సరూర్నగర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్తం గా భార్గవ్ రామ్ నేతృత్వం లో ఆర్. కె పురం డివిజన్ అధ్యక్షుడు గణేష్ పున్న నేత సభాధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిది కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి కచ్చన్న గారి లక్ష్మా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దేప భాస్కర్ రెడ్డి, విచ్చేసి వారు మాట్లాడుతూ ఈ దేశం కి స్వాతంత్ర్యం రావడం లో గాంధీ పాత్ర ఎంతో గొప్పది అని తాను చూపిన శాంతి, అహింస మార్గలు నేటి యువతకి ఎంతైనా అవసరం ఉంది అని సత్యం ని విడనాడకుండా ఎల్లపుడు సత్యన్నే ప్రపంచానికి పంచాలని అన్నారు, ఈ భారత దేశం అనేది అన్ని మతాల ప్రజలు స్వేచ్ఛ స్వతంత్ర గా జీవించాలని వారి మత ధర్మలను వారు పాటిస్తూ ఇతర మతాలను గౌరవించాలని అంటరాని తనాన్ని అంతం చేయాలనీ అణగారిన వర్గాల అభ్యున్నతికై డా బాబా సాహెబ్ అంబేద్కర్ ఎంతో శ్రమించి గొప్ప గ్రంధం అయినా భారత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసారు కానీ నేటి బా. జ పా పార్టీ పది సంవత్సరాల నుండి కేంద్రం లో అధికారం లో ఉండి రాజ్యాంగాన్ని మరియు రాజ్యాంగం కల్పించిన హక్కులను తుంగలో తొక్కుతూ ప్రజలను మతాల వారీగా విడగొడుతూ రాజకీయం చేస్తూ దేశాన్ని విచ్చినం చేసే ప్రయత్నం చేస్తుంది కాబట్టి ప్రజలకు వాస్తవికతను తెలియ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు కాంగ్రెస్ పార్టీ లక్ష్యం సమసమాజ స్థాపన అని అన్నారు ఈ కార్యక్రమంలో లో చిగురింత పారిజాత, అనిత, బోయిని శంకర్ యాదవ్, నల్లెంకి ధనరాజ్ గౌడ్, చిలుక ఉపేందర్ రెడ్డి, బండి మధుసూదన్ రావ్, శివ ప్రసాద్, జంగారెడ్డి, ఇమ్రాన్ అలీ సంతోష్,యునస్, కరీం, రమేష్,అరుణ, లక్ష్మి,సుశీల, రవళి, రేణుక, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు

## రూ.110 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, మధుయాష్కీ గౌడ్

ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి



ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ. 110 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ గారు పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మధుయాష్కీ ఆధ్వర్యంలో శనివారం హయత్‌నగర్‌లో టి – నగర్ కాలనీలోని తన నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ. ఎల్బీనగర్ లో గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధి. 15 నెలల కాంగ్రెస్ పాలన లో జరుగుతుందని వివరించారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా అద్భుతమైన పథకాలను రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని.. కానీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో కొంత వైఫల్యం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యకర్తలు ఈ విషయాల ను గమనించి ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. నియోజక వర్గంలో నూ జరుగుతున్న అభివృద్ధి పనులను. ప్రజలకు వివరించాలని సూచిం చారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు మంత్రిగారు విచ్చేస్తున్నందున కార్యకర్తలు ఘన స్వాగతం పలికి విజయవంతం చేయాలని సూచించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నిధులు మంజూరు అవుతుంటే. అక్కసుతో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నాడని విమర్శించారు. దొంగ చాటున వెళ్లి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా ప్రోటో కాల్ ప్రకారం జిల్లా ఇన్చార్జి మంత్రి పేరు లేకుండా శిలాఫలకాలు ఏర్పాటు చేస్తున్నారని, వాటిని తొలగించాల్సిందేనని కార్యకర్తలకు సూచిం చారు. మొన్న హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ గారిని అవమానకరంగా మాట్లాడి కాపాడాలంటూ అసెంబ్లీలో. సీఎం, మంత్రు ల చుట్టూ తిరిగాడని విమర్శించారు. అంతేకాకుండా కాంగ్రెస్ లోకి వస్తే నన్ను అడ్డుకునే వారెవరు లేరు అంటూ సిగ్గు లేకుండా సుధీర్ రెడ్డి చెప్పుకుంటూ తిరుగుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టపడి గెలిపిస్తే మోసం చేసి బిఆర్ఎస్‌లోకి వెళ్లి మళ్లీ కాంగ్రెస్ లోకి వస్తానంటూ చెబుతున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించి పదవులు ఇచ్చినప్పుడే పార్టీని నిలబడుతుందని పేర్కొన్నారు. ఇందుకు తాను కృషి చేస్తూ, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండ గా ఉండి పనిచేస్తానని పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చినా తనకు నేరుగా ఫోన్ చేయాలని సూచించారు. పదేళ్లుగా బీఆర్ఎస్ నేతలతో అంటగాగిన అధికారులు ఇంకా వారి అక్రమాలకు మద్దతు తెలుపుతున్నారని, అలాం టి వారిపై తప్పక చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతేకాకుండా రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని, నియోజక వర్గంలోని ఈ విషయంపై కార్యక్రమాలను నిర్వహిద్దామని పేర్కొన్నారు. రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి కాంగ్రెస్ నేతలు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి రాగుల వెంకటేశ్వర్ రెడ్డి సుజాత నాయక్ మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్ డివిజన్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ, చెన్నగొని రవీందర్ గౌడ్, కుట్ల నరసింహ యాదవ్, శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, లింగాల కిషోర్ గౌడ్, మంజులా రెడ్డి, శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, జైపాల్ రెడ్డి, నేలపాటి రామారావు, గణేష్ నాయక్, మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి, రజిని రావు, వసంత, రాజేశ్వరి, అనసూయ, అమరావతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్

– అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మస్కు శ్రీనివాస్

యాచారం, మార్చి 05 (ప్రజాజ్యోతి):



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కలలుగన్న ఆశయాలను, సంకల్పాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మస్కు శ్రీనివాస్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల సందర్భంగా అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆ నాయకులు మాట్లాడారు. దళిత జాతిలో పుట్టిన మహోన్నత నాయకుడు ఉన్నత స్థాయి పదవుల్ని అధిరోహించి బడుగు, బలహీన, అంటరాని వర్గాల సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఆయన పోరాటం, సంస్కరణలు, కొనియాడదగినదని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్‌ల ఆదర్శంతోనే పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ ఏ,బి,సి,డి వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా సుదీర్ఘ పోరాటం చేసి రిజర్వేషన్ ఫలాలను అందించారని తెలిపారు. మహనీయుల ఆశయాలను తప్పకుండా ఉద్యమ రూపంలో కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో చింతుల్ల సాయిలు, అంబేద్కర్ యూత్ మాజీ అధ్యక్షుడు మస్కు యాదగిరి, మస్కు మహేందర్, మాజీ అధ్యక్షులు జోగు అంజయ్య, మండల అధికార ప్రతినిధి మస్కు యాదగిరి తదితరులు ఉన్నారు.

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం డాక్టర్ జగ్జీవన్ రామ్ భవన్‌లో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పిం చారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతు బాబూజీ స్వాతం త్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు. భారత అత్యున్నత ఉప ప్రధాని పదవిని అధిష్ఠించిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు ఆ గొప్ప యోధుడికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ చైర్మన్ డాక్టర్ అవిజ జేమ్స్,130 డివిజన్ అధ్యక్షులు సోమన్న శ్రీధర్ రెడ్డి, 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ , 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి మరియు దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు, నాయకులతో పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

– బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి

– బిజెపి బిజెవైఎం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు

చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):





బాబు జగ్జీవన్ రామ్ ను యువత ఆదర్శంగా తీసు కోవాలని బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సంఘ సంస్కర్త స్వాతంత్ర యోధుడు దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో దళిత మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రవల్లి అశోక్ ఆధ్వర్యంలో బిజెపి బిజేవైఎం నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. యువత బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శంగా తీసుకోవాల న్నారు. సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేశార ని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, బండారి చంద్ర శేఖర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చాకలి శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, వెంకటేష్, ప్రకాష్, చేగురి ప్రవీణ్ రెడ్డి, అభిలాష్ బాబు, గోవర్ధన్, జై సింహారెడ్డి, బి జె ఆర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారుల చదువుల కోసం లయన్స్ క్లబ్ చేయూత కొండ విజయ్ కుమార్

**కార్పొరేటర్ హేమ శ్యామల చేతుల మీదుగా అందచేత..**




**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):**

విద్యను అభ్యసిస్తూ ఫీజ్ చెల్లింపు విషయంలో ఇబ్బందులు పడుతున్న చిన్నారి విద్యార్థులు వి. భావన ( 6వ తరగతి) వి సాయి నిఖిల్ ( 4వ తరగతి) విద్యను అభ్యసిస్తున్నారు. స్కూల్ ఫీజ్ చెల్లింపు విషయంలో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హెూప్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొండ విజయ్ కుమార్ రూ 20 వేల రూపాయలు చెక్కును సీతాఫల్ మండి కార్పొరేటర్ హేమ శ్యామల చేతుల మీదుగా అందచేశారు. పేద వారికి సహాయం అందచేయడంలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందు వుంటుందని తెలిపారు. ఈ సదర్భంగా లయన్స్ సభ్యులను కార్పొరేటర్ అభినందించారు. ఈ కార్యక్రమలో శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, మధు సుధన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, రాజశేఖర్, మారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**– టిపిసిసి చైర్మన్ మధు యాష్కీ గౌడ్**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

సంఘసంస్కర్త, అణగారిన వర్గాల గొంతుకై హక్కుల కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయులు, మాజీ ఉప ప్రధాని శ్రీ జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా ఎల్బీనగర్‌లోని వారి విగ్రహానికి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన జగ్జీవన్ రామ్ గారి సేవలు దేశ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి , కాంగ్రెస్ నేత ముద్ద గోని రామ్మోహన్ గౌడ్ కార్పొరేటర్లు దరిపల్లి రాజశేఖర్ రెడ్డి రాగుల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వన్ నేషనల్ బి వన్ ఎలక్షన్ కార్యక్రమంలో బిజెపి నాయకులు

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలో పిఏ నగర్ మక్త విలేజ్ వన్ నేషనల్ బి వన్ ఎలక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న గుండు గణేష్ ముదిరాజ్, బిజెపి నాయకులు. సీనియర్ నాయకులు శ్రీను జాజి రావు రాము ఆధ్వర్యంలో స్థానిక కాలనీవాసులు పాల్గొనడం జరిగింది ప్రజల నుంచి మంచి స్పందన లభించడం జరిగింది ఈ కార్యక్రమానికి సీనియర్ బిజెపి నాయకులు కలివేముల మనోహర్ మాణిక్యరావు గుండె గణేష్ ముదిరాజ్ మరియు వన్ నేషనల్ వన్ ఎలక్షన్ కన్వీనర్ మియాపూర్ డివిజన్ కిరణ్ కుమార్ రెడ్డి జాజి రావు శీను శ్రీధర్ రెడ్డి శ్రీధర్ సోను అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సంపన్నులకు ఏ మాత్రం తగ్గకుండా పేదలకు సన్న బియ్యం పంపిణీ

**– పేదల సంక్షేమమే.. కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం!**
**– కాంగ్రెస్ పార్లమెంటరీ యువ నేత కే. పురుషోత్తం రెడ్డి**
**– కొందుర్గు మండలంలోని రేగడి చిల్కమర్రి, ఉత్తరాస్ పల్లి, భైరంపల్లి గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ**

**నందిగామ, ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):**

ఒకప్పుడు నిరుపేదలు పండగ వస్తే తప్ప సన్న బియ్యం చూసేవారు కాదని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఇకపై ప్రతిరోజు పేదలు సన్నబియ్యంతో పండగే చేసుకోవచ్చని కాంగ్రెస్ పార్లమెంటరీ యువ నేత కోగురి పురుషోత్తం రెడ్డి అన్నారు. శని వారం కొందుర్గు మండలంలోని రేగడి చిల్కమర్రి, ఉత్తరాస్ పల్లి, భైరంపల్లి గ్రామాల్లో ప్రభుత్వ రేషన్ షాపులో పేదలకు సన్నబియ్యం కార్యక్రమాన్ని గ్రామ నాయకులతో కలిసి పురుషోత్తం రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంపన్నులకు ఏ మాత్రం తక్కువ కాకుండా సమానంగా పేదలకు సన్న బియ్యం పంపిణీ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమం మే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అన్నారు అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితర కేబినెట్ మంత్రులకు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. చెప్పిన మాట ప్రకారం ఎంతో చిత్తశుద్ధితో పేదలకు సన్న బియ్యం



పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలు రుణ పడి ఉంటారని పేర్కొన్నారు. దశలవారీగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎక్స్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంజి రెడ్డి,ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ శ్రీనివాస్, బోడమల్లేష్, కుమార్, మల్లేష్ రామరాజు, మనేశ్వర్, రెహ్మాన్, హమీద్, ధోని,ప్రసాద్,సుదర్శన్ రెడ్డి రవీందర్ రెడ్డి, రవిఎడ్ల, బల్రెడ్డి, బాలరాజు, రమేష్, శ్రీనువాస్ రెడ్డి,జంగయ్య,రేషన్ డీలర్ లు హరీశ్వర్ రెడ్డి, సిద్ధు, రత్నయ్య నాయకులు రాజేశ్వర్, ఆదిల్, బాలరాజు, శ్రీరామ్, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ శోభాయాత్ర వాల్ పోస్టర్ విడుదల

**చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):**

ఏప్రిల్ 12న హనుమాన్ జన్మోత్సవం పురస్కరించుకొని చేవెళ్ల పట్టణం లో నిర్వహించే వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర వాల్ పోస్టర్ ను శనివారం చేవెళ్ల పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణం లో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు చిలుకూరి శ్రీనివాస్, గోంగుపల్లి రాఘవేందర్ మాట్లాడు తూ చేవెళ్ల నగరంలోని హనుమాన్ మందిర్ నుంచి నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి హిందువు తనకు తాను సొంతంగా ఆలోచించి వాస్తవాలను తెలుసుకోవాలని సంఘటితమైతేనే సంక్షేమంగా ఉంటామని విషయం గ్రహించాలన్నారు. కులాలకు అతీతంగా అందరం జాగృతమైతేనే హిందువుల మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. రాజకీయాలు, కులాలకు అతీతంగా హిందూ శక్తి ప్రదర్శన కోసం ప్రతి ఇంటి నుంచి ఒక హిందూ కార్యకర్తతరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ



పరిషత్ బజరంగ్ దళ్ నాయకులు వెంకటేష్, చంద్రశేఖర్, రాఘవేందర్ చారి, నక్క మహేష్, మందుమూల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, గండు రవీందర్, న్యాయవాది మల్లేష్, మద్దెల విట్టలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య నగర్ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం

**– అనంతల వెంకటేష్ గౌడ్ ను అభినందించిన రాచకొండ సిపి**

**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి )**

ఒక్కో సీసీ కెమెరా100 మంది పోలీసులతో సమానమని, నేరం జరిగిన గంటల వ్యవది లోనే నేరస్తులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో సొంత నిధులు వెచ్చించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని,నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న సూర్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంతల వెంకటేష్ గౌడ్ ను రాచకొండ సిపి సుధీర్ బాబు అభినందిస్తూ ఆయన చేతుల మీదుగా మెమొంటో అందజేశారు .రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శనివారం ఎల్బీనగర్ లోని కుషాల్ కన్వెన్షన్ హాల్ లో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఎల్బీనగర్ జోన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసుకున్న సీసీటీవీ కెమెరాల ను రాచకొండ సి పి సుధీర్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ఎల్బీనగర్ జోన్ డిసిపి ప్రవీణ్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న



కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ నేరాలు జరిగిన కొన్ని సందర్భాల్లో నేరస్తులను గుర్తించేందుకు కష్టంగా మారుతుందని, ఇలాంటి సమస్యను అధిగమించేందుకు ప్రతి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వలన పోలీసులకు సహకరించడమే కాకుండా, నేరాల నియంత్రణకు కృషి చేసిన వారు అవుతారన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న ప్రాంతాల్లో నేరాలు చేయడానికి నేరస్తులు భయపడతారని అన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న కాలనీ అధ్యక్షులను ఆయన అభినందించారు.

# గొప్ప సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ లక్ష్మారెడ్డి

**- మండల కేంద్రంలో ఘనంగా జయంతి వేడుకలు**

శామీర్ పేట్, ఏప్రిల్ 05,(ప్రజాజ్యోతి)

భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఎంపీగా, కేంద్ర మంత్రి గా, దేశ ఉప ప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీ యమన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలు పెరుగని కృషి



చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హరి హర శివరాజ దేవాలయం చైర్మన్ వంగ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ జామ్ రవి, మాజీ ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, వెంకటరమణ రెడ్డి, నర్సింలు, భూపాల్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ గౌడ్, జెర్రిపోతుల నర్సింలు, రమేష్, వెంకటేష్, ఇర్మయ, యాదగిరి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

**- 118వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు**

కోహెడ, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని కోహెడ మండలంలోని భార్గవాపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షుడు మంద మల్లేశం ఆధ్వర్యంలో జరిగాయి. ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గవ్వ వంశీధర్ రెడ్డి హాజరై, జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ, జగ్జీవన్ రామ్ వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి, దేశ స్వాతంత్ర్య పోరాటంలో అమోఘ పాత్ర వహించాడు. క్విట్ ఇండియా ఉద్యమంలో చురుగ్గా పాల్గొని, బ్రిటిష్ ప్రభుత్వ దుర్నీతిని ధీటుగా వ్యతిరేకించాడు. స్వాతంత్ర్యం అనంతరం నాలుగు దశాబ్దాలు పార్లమెంటులో సేవలందించి, ఉప ప్రధాని



హోదాలో దేశానికి ఎనలేని కృషి చేశాడు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, కాంటెస్టెడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు, వేముల శ్రీనివాస్, ముంజ ప్రకాష్ గౌడ్, మనోహర్, పొన్నాల మోహన్, మరాఠి మణిదీప్ కుమార్, లక్ష్మన్, గోరీట్యాల విజయ, తాడేం బాలయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య నగర్ కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయం

**- అనంతల వెంకటేష్ గౌడ్ ను అభినందించిన రాచకొండ సిపి**

అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి )

ఒక్కో సీసీ కెమెరా100 మంది పోలీసులతో సమానమని, నేరం జరిగిన గంటల వ్యవధిలోనే నేరస్తులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని, హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో సొంత నిధులు వెచ్చించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని,నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న సూర్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు అనంతల వెంకటేష్ గౌడ్ ను రాచకొండ సిపి సుధీర్ బాబు అభినందిస్తూ ఆయన చేతుల మీదుగా మెమెంటో అందజేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శనివారం ఎల్బీనగర్ లోని కుషాల్ కన్వెన్షన్ హాల్ లో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఎల్బీనగర్ జోన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసుకున్న సీసీటీవీ కెమెరాల ను రాచకొండ సి పి సుధీర్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ఎల్బీనగర్ జోన్ డిసిపి ప్రవీణ్ కుమార్‌తో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులను ఆయన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ నేరాలు జరిగిన కొన్ని సందర్భాల్లో



నేరస్తులను గుర్తించేందుకు కష్టంగా మారుతుందని, ఇలాంటి సమస్యను అధిగమించేందుకు ప్రతి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసు కోవడం వలన పోలీసులకు సహకరించడమే కాకుండా, నేరాల నియంత్రణకు కృషి చేసిన వారు అవుతారన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న ప్రాంతాల్లో నేరాలు చేయడానికి నేరస్తులు భయ పడతారని అన్నారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్న కాలనీ అధ్యక్షులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ ప్రధాన కార్యదర్శి బొర్ర జైపాల్ రెడ్డి, తంగేళ్ల సంజీవరెడ్డి, గంట శ్రీనివాసరెడ్డి, అంతటి స్వామి గౌడ్, మారెడ్డి చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కేశంపేట ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి )

కేశంపేట మండల కేంద్రంలోని నిర్దవెల్లి గ్రామ సమీపంలోని వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం తెల్లవారుజామున ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు సిఐ నరహరి తెలిపారు. తెల్లవారుజామున ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పెట్రోలింగులో ఉన్న పోలీసులు పట్టుకుని డ్రైవర్ కాటిక మహేష్ ను ఇసుక తరలింపుకు అనుమతులు ఉన్నవా అని విచారించగా, ఎలాంటి అనుమతులు లేవని తెలిపాడు. వెంటనే ట్రాక్టర్, ని డ్రైవర్ ని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటనపై పెట్రోలింగ్ విధి




నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్ చిందం శ్రీశైలం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ నరహరి తెలిపారు.

# నిరుపేదలకు కడుపు నింపడానికి సన్నబియ్యం పంపిణీ..!

**- కాంగ్రెస్ నాయకుడు గడ్డం జంగయ్య**



నందిగామ, ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):

సన్న బియ్యం బువ్వతో పేద్దోడి కడుపు నింపాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది అని కాంగ్రెస్ నాయకుడు గడ్డం జంగయ్య అన్నారు. నందిగామ మండల పరిధిలోని మొదళ్లగూడం గ్రామ పంచాయతీలోని మజీద్ మామిడిపల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ ఏకైక రాష్ట్రం తెలంగాణలోనే సన్న బియ్యం ఇవ్వడంలో ప్రభుత్వం ముందు వరుసలో నిలిచిందని తెలిపారు. నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసింహ, రాజలింగం, సతీష్ కుమార్, శేఖర్ రెడ్డి, నరేంద్ర, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో శ్రీరామనవమి వేడుకలు



చేవెళ్ల ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):

చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ చిన్నప రెడ్డి ఉపాధ్యాయులు ముందస్తు శ్రీరామ నవమి వేడుకలను ఘనం గా నిర్వహించారు.విద్యార్థులకు వడపప్పు, పానకం అందించి విద్యార్థులకు పండుగ విశిష్టత గురించి తెలిపారు. సంవత్సరంలో ఒకసారి ఈ పానకాన్ని స్వీకరించడం వలన రోగ నిరోధక శక్తి లభిస్తుందని అందుకే శ్రీరామనవమి రోజున ఈ పానకని ప్రజల స్వీకరిస్తారని విద్యార్థులకు తెలిపారు. అలాగే రాముని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ఉండాలని రామ లక్ష్మణుని లాగా అన్న దమ్ములు భార్య భర్తలు అంటే సీతారాముడని తండ్రి కొడుకులు అంటే దశరథుడు రాముడు గురు శిష్యులు అంటే విశ్వామిత్రుడు రాముడు లాగా సేవకుడు అంటే హనుమంతుని లాగా ఉండాలని రామాయణం చెబుతుందని అందుకే రామాయణాన్ని చదవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వరరావు, దండ రాణి మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, శివకుమార్ ఆంజనేయులు, ప్రవీణ్, జగదీష్, సల్మా షహీన, రబియా, హుర్షాన్ కాశి వీణ విద్యార్థులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల గొంతుక బాబు జగ్జీవన్ రామ్

**– డీసీఎంఎస్ ఛైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి**



**చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):**

స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, సామాజిక న్యాయం కోసం పోరాడిన అణగారిన వర్గాల గొంతుక బాబు జగ్జీవన్ రామ్ అని రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ ఛైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయ సాధనకు గొప్ప కృషి చేసిన సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అణగారిన వర్గాల గొంతుకగా వారి అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో దేశమోల ఆంజనేయులు, మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ ఊరడి నరసింహులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బ్యాగరి నర్సింలు, మాజీ ఎంపీటీసీ ఎల్లన్న, చందు, మైనార్టీ మండల అధ్యక్షుడు అబ్దుల్ గని, దండు సత్యం, మాధవరెడ్డి, నర్సింలు సుదర్శన్ మల్లేష్ అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ పరిధి లోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ జనంపల్లి పురేందర్ రెడ్డికి సన్మానం చేసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ చంద్రకాంత్, సంజీవరెడ్డి, కార్పొరేటర్ రోజా దేవి, గొట్టుముక్కల భాస్కరరావు, గొట్టుముక్కుల పాండురంగారావు, గొట్టుముక్కుల దేశాలు, ఆర్ కార్తీక్ రావు, కురుమూర్తి స్వామి, మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు రామచంద్ర రావు జి నర్సింగరావు, డాక్టర్ వంశీ, తాండవ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, భగవాన్, శ్రీధర్, సూర్యనారాయణ, సుధాకర్, జి ప్రసాద్, వెంకట్ రాజ్, పురుషోత్తం, కిషోర్, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, మూర్తి, గ్రానైట్ సూర్యనారాయణ, కిషోర్, నాయకులకు కమిటీ సభ్యులు కాలనీవాసులు మహిళ సోదరీమణులు, మిత్రులకు పత్రిక సోదరు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకం

**– రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

ఎల్బీనగర్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్‌లో పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమలలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, దళిత సమాజాభివృద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవని కొనియాడారు.సామాజిక సమానత్వం కోసం తన జీవితకాలం పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ గారని అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు, కార్మికోద్యమాలను నడిపారని తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా, కార్మిక సంక్షేమ విధానాలకు బాటలు



వేసిన బాబూ జగ్జీవన్ రామ్ కార్మిక లోక పక్షపాతి అని కీర్తించారు. జీవిత పర్యంతం పేదలు, పీడిత వర్గాల సంక్షేమం, హక్కుల సాధన కోసం పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ ప్రజలు ప్రేమగా పిలుచుకునే 'బాబూజీ'గా ప్రఖ్యాతులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జోర్రిగల శ్రీకాంత్ గారు, కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి ,వంగ మధుసూదన్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు, డివిజన్ సీనియర్ నాయకులు, దళిత సంఘాల నాయకులు, బీజేవైఎం నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల మోహరింపుతో కంచె వేయడం ఆపాలి

- **సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెరుమళ్ళ అంజయ్య**
- **రైతుల భూములకు కంచె వేయడాన్ని నిరసిస్తూ ఆందోళన**
- **ఫార్మా వ్యతిరేక పోరులో కలిసిరావాలి కదిలిరావాలి**
- **అడ్డంకులెన్నైనా రైతులతో పాదయాత్ర కొనసాగిస్తాం**

**యాచారం, మార్చి 05 (ప్రజాజ్యోతి):**

పోలీసు బలగాల మోహరింపుతో రెవెన్యూ అధికార యంత్రాంగం రైతుల భూముల్లో ఫార్మాసిటీకి బలవంత భూసేకరణ, కంచె వేయడం ఆపివేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పెరుమళ్ళ అంజయ్య అన్నారు. మేడిపల్లిలో రైతుల భూములకు కంచె వేయడాన్ని నిరసిస్తూ శనివారం సిపిఎం పార్టీ శ్రేణులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడారు. మేడిపల్లిలో పోలీసుల మొహరింపుతో అధికారులు కంచె వేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. కోర్టులో స్టే ఆర్డర్ ఉండగా రైతులు భూముల్లోకి ఎలా వస్తారని రైతులు అధికారుల్ని నిలదీశారని అన్నారు. కంచెవేయడం ఉపసంహరించుకోకపోతే సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్ర నాయకులందరూ ఫార్మా భూముల విషయంలో ఆందోళన చెందవద్దని రైతులకు అండగా ఉంటామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి



ఓట్లు వేసి గెలిపిస్తే తిరిగి భూములు ఇస్తామని చెప్పి నాడు కాంగ్రెస్ పార్టీ రైతులని నమ్మబలికి మోసం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు ఒకమాట ఎన్నికల్లో గెలిచాక ఒక మాట అన్నచందంగా మాట మార్చి ఫార్మసిటీ ఉంటుందని రద్దు చేయడం లేదని స్వయంగా సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని అన్నారు. కాగ్రెస్ ప్రభుత్వం ఫార్మ భూముల విషయంలో సిఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గత నెల 27, 28న చలో కలెక్టరేట్ పాదయాత్రను పోలీసులు తిరస్కరించారని త్వరలోనే ఎన్ని అడ్డంకులు ఎదురైనా పాదయాత్ర కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. రైతులు అధైర్య పడొద్దని ఫార్మా వ్యతిరేక పోరులో రైతాంగమంతా కదిలిరావాలని కలిసిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. జంగయ్య తదితరులు ఉన్నారు.

## కుల వివక్షను ఎదుర్కొని సమానత్వం కోసం పనిచేసిన గొప్ప మానవతావాది బాబు జగ్జీవన్

**– ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :**

కుల వివక్షను ఎదుర్కొని సమానత్వం కోసం పనిచేసిన గొప్ప మానవతావాది బాబు జగ్జీవన్ అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ నరసాపూర్ క్రాస్ రోడ్‌లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం పోరాడిన మహానుభావుడు బాబు జగజీవన్ అని దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియచెప్పే బాధ్యత మనందరికీ ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రములో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్,



ముద్దం నరసింహ యాదవ్, మందాడి శ్రీనివాస్ రావు, నియోజక వర్గం నాయకులు, మహిళలు నాయకులు మరియు దళిత సంఘము సభ్యులు పాల్గొన్నారు

## హిమాయత్ నగర్ లో మ్యాక్స్ ఫ్యాషన్ రీ లాంచ్

**హిమాయత్ నగర్, ఏప్రిల్ 5( ప్రజాజ్యోతి) :**

ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్ మ్యాక్స్ ఫ్యాషన్ హైదరాబాద్ హిమాయత్ నగర్ ఓం అర్జున్ టవర్స్ లో బుధవారం ప్రారంభమైంది. సువిశాలమైన విస్తీర్ణంగల ఈ నూతన మ్యాక్స్ స్టోర్ అత్యాధునిక రూపంతో మంచి నాణ్యత, ఆకర్షణీయమైన దుస్తుల శ్రేణిని కలిగి ఉంది. అలాగే ఈ స్టోర్ హైదరాబాద్ ఫ్యాషన్ వినియోగదారుల అభిరుచికి తగిన విధంగా ఉంది. ఇక్కడ అన్నివర్గాల వారికి అందుబాటులో ధరలు ఉండటం విశేషం. వినియోగదారులు తాము చెల్లించిన ధరకు తగిన నాణ్యమైన దుస్తులను మ్యాక్స్ స్టోర్లలో పొందొచ్చు. కస్టమర్లు సంతృప్తికరమైన ధరలకు ఆధునిక ఉమెన్స్‌వేర్, మెన్స్‌వేర్, కిడ్స్‌వేర్, ఫ్యాషన్ యాక్ససరీస్ కోసం, విలక్షణమైన, ప్రత్యేక గొప్ప షాపింగ్ అనుభవం కోసం మ్యాక్స్ స్టోర్‌ను సందర్శించవచ్చు.

# రైళ్లలో మహిళలపై పెరిగిపోతున్న లైంగిక దాడులు

- వికలాంగురాలిపై అత్యాచారం చేసిన నిందితునిపై 2016 ఆర్పీడీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలి.
- ఎన్పీఆర్డీ అధ్యక్షులు. యం.బసవరాజ్ పాటిల్.

కల్హేర్.5. ఏప్రిల్ ప్రజా జ్యోతి

సంగారెడ్డి జిల్లాలోని రాష్ట్ర అధ్యక్షులు ఏం బసవరాజ్ పాటిల్ మాట్లాడుతూ రక్సేల్ -సికింద్రాబాద్ సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలులో అర్ధరాత్రి వాష్ రూమ్కు వెళ్లిన ఆటీజం కలిగిన(వికలాంగురాలు) బాలిక పై లైంగిక దాడి చేసిన నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలని ఎన్పీ ఆర్డీ జిల్లా అధ్యక్షులు యం.బస్వరాజు పాటిల్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ.. రైళ్లలో వరుసగా మహిళలపై లైంగిక దాడులు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదనం వ్యక్తం చేశారు. మార్చి నెలలో మేడ్చల్ కు వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో బాలికపై అత్యాచార యత్నం ఘటన మరువకముందే మళ్ళీ ఆటీజం కలిగిన వికలాంగు రాలిపై లైంగిక దాడి జరిగిందని మండిపడ్డారు. రైలులలో మహిళలకు భద్రత లేదనే దానికి ఈ మధ్యలో జరిగిన ఘటనలే నిదర్శన మన్నారు. రైల్వే భద్రత వైఫల్యం మూలంగానే ఇలాంటి ఘటనలు జరుగుతు న్నాయని మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంద న్నారు. రైల్లో పోలీస్ భద్రత పెంచాలని, మహిళలకు రక్షణ కల్పిం చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఆటీజం కలిగిన బాలికపై లైంగిక దాడి చేసిన నిందితునిపై 2016 ఆర్పీడీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని, బాలికకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.



# ఘనంగా నారాయణ పాఠశాలలో మాతృ పూజోత్సవ వేడుకలు

- భూమికి ఉన్న ఓర్పు అమ్మకు ఉంటుంది
- మాతృమూర్తిని ఎల్లప్పుడూ గౌరవించాలి
- నారాయణ విద్యాసంస్థల ఏజీఎం వేణుగోపాల్

కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :

తల్లికి భూమికి ఉన్నంత ఓర్పు ఉంటుందని పిల్లలు ఎల్లప్పుడూ మాతృమూర్తిని గౌరవించాలని నారాయణ విద్యాసంస్థల ఏజీఎం వేణుగోపాల్ అన్నారు. శనివారం శేర్లింగంపల్లి నియోజకవర్గం, వివేకా నంద నగర్ డివిజన్, మాధవరం నగర్ కాలనీలోని నారాయణ పాఠశాల విద్యార్థులు "అమ్మకు వందనం"అనే కార్యక్రమాన్ని ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి యొక్క మాతృమూర్తులకు పాద పూజ చేసి శాలువాలతో సన్మానం చేసి వివిధ రకాల బహుమతులను ఇచ్చి వారి మాతృమూర్తులను ఆనందోత్సాహాలను చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన నారాయణ విద్యాసంస్థల ఏజీఎం వేణుగోపాల్ మాట్లాడుతూ అమ్మ తన ఆత్మ




శరీరాన్ని పంచి,రక్తాన్ని పాలుగా మార్చి మనకు జన్మనిస్తుంది. మన మౌనాన్ని కూడా అర్థం చేసుకుంటూ, మనకు బాధ కలిగితే విలవిల్లాడుతూ, మన సంతోషంలో తన సంతోషాన్ని వెతుక్కుంటూ, మన కోసం యంత్రాల్లా పని చేసే తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్వేతా, ఆర్ ఐ కృష్ణ, డీన్ ప్రత్యూష, వైస్ ప్రిన్సిపల్స్ కవిత, లక్ష్మీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సమానత్వం కోసం పని చేసిన గొప్ప మానవతావాది జగ్జీవన్ రాం

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :

బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు ఎత్తిరి రమేష్ అధ్యక్షతన దళిత నాయకులు ఏ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావ్, నరేందర్ రెడ్డి, కేశవరావులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఆశయాలను కొనసాగిద్దాం అని నినాదం ఇచ్చారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ జగ్జీవన్ రాం బీహార్ రాష్ట్రంలో జన్మించి చిన్ననాటి నుండే కుల వివక్షను ఎదుర్కొని సమానత్వం కోసం పనిచేసిన గొప్ప మానవతవాది అన్నారు. బలహీన వర్గాల ఆర్థిక వెనకబాటుపై అధ్యయనం చేసి సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే అతిపిన్న వయసులో కేంద్ర క్యాబినెట్లో మంత్రిగా మరియు వివిధ మంత్రిత్వ శాఖలలో సుదీర్ఘకాలం పని చేసి దేశానికి సేవలందించి న నాయకుడు బాబు జగ్జీవన్ రాం అని అన్నారు. అలాగే రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా కూడా ఉన్నారని అన్నారు. ఇలాంటి మహానాయకుని ఆదర్శంగా తీసుకొని అతని ఆశయాలను కొనసాగించ చాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నది అన్నారు.



ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామరాజు, నర్సింగ్ యాదవ్, నరసింహాచారి,మనుభూషన్, రాజు, ఆంజనేయులు, జ్యోతి, వెంకట స్వామి రెడ్డి, చాంద్ పాషా,రాయల్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ స్నాతకోత్సవం

చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):

సాగర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ - ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్ స్కూల్ (ఎస్జీఐ-ఎఫ్ఏబీఎస్), ఎస్వీవీఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో 8వ పీజీడీఎం అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ డిగ్రీ స్నాతకోత్సవం హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. సాగర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ - ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్ స్కూల్ తరుపున మొత్తం 148 మంది విద్యార్థులకు డిగ్రీ డిప్లొమా పట్టా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి పద్మభూషణ్ శ్రీ కె. పద్మనాభయ్య (ఐఏఎస్ రిటైర్డ్), కేంద్ర హోంశాఖ మాజీ కార్యదర్శి




ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యవసాయ రంగంలో మేనేజ్మెంట్ విద్యను ప్రోత్సహిస్తున్న ఎస్జీఐ దృష్టిని ప్రశంసించారు. యువ నిపుణులు సాంకేతికతను స్వీకరించి, దేశ వ్యవసాయాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు. విశిష్ట విద్యా కృషికి "అకడమిక్ ఎక్సలెన్స్" "కాంప్రెహెన్సివ్ ప్రాజెక్ట్ ఎక్సలెన్స్" అవార్డులు అందించబడ్డాయి. 2009లో స్థాపితమైన ఎస్జీఐ- ఎఫ్ఏబీఎస్, అగ్రి బిజినెస్ మేనేజ్మెంట్ విద్యలో నాణ్యతకు నిదర్శనంగా నిలుస్తోందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డబ్ల్యూ.ఆర్. రెడ్డి, శ్రీమతి మాలతి రెడ్డి, ప్రొఫెసర్ కె.వి. రాజు తదితరులు హాజరయ్యారు.

# మాదిగల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్

ప్రభుత్వం పెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి



బాలానగర్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :

మాదిగ జాతి ముద్దు బిడ్డ, మాదిగల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన అడుగుజాడల్లో మాదిగలు నడవాల్సిన అవసరం ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. మాదిగల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈనేపథ్యంలోనే ఎస్సి వర్గీకరణను చేపట్టిందని అన్నారు. శనివారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్, ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి అధికారిక వేడుకలకు విచ్చేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజీవ్ యువవికిరణం పథకంలో ఎస్సి, ఎస్టి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మల్లిగారి లక్ష్మయ్య, బందిగా బాల నర్సింహ, నల్లాల రమేష్, కుక్కల రమేష్, ప్రసన్న కుమార్, జిల్లా ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, గజానంద్ శేఖర్, జల్లా శివ,మాదరి శ్రీనివాస్, రిషి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

- కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :

మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్ పల్లి నియోజకవర్గంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాల వేసి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని, ఇండో పాక్ యుద్ధంలో ఆయన భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారని కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయు డు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి. సంజీవరావు, మేకల మేకల్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఫణీంద్ర కుమార్, దేవ సహాయం, రేష్మ, సరోజ, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ధవల్ గారి గోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):

పామేన మాజీ సర్పంచ్ ధవల్ గారి గోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. గోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్న గారి శ్రీకాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గోపాల్ రెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షిం చారు. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

– బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి

చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):



బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని బిజెపి చేవెళ్ల మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రతి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. అలాగే చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం రాష్ట్రకార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాష్ పాల్గొంటారని తెలిపారు. కావున బిజెపి జిల్లా నాయకులు సీనియర్ నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొని బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ప్రముఖ సంఘసంస్కర్త మరియు రాజకీయ నాయకుడు డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి

నవాబుపేట్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)



పురస్కరించుకొని నవాబుపేట మండలం చౌరస్తాలో గల డా. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకటరెడ్డి మాజీ ఎంపీటీసీ ఇక్బాల్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కరణం రఘు సీనియర్ నాయకులు ఆనందం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ నరసింహారెడ్డి మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గణపురం ప్రసాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి శేఖర్ పులుమద్ది రాములు మల్లేశం పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం:బీ వి జగదీశ్వర్ గౌడ్

– రేషన్ కార్డు ద్వారా లబ్ధిదారులకు సన్న బియ్యం పపిణీ పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):



ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులకు ధన్యవాదాలు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఈరోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర నగర్ రేషన్ దుకాణం నందు శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు గారు, డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి గారు, రంగారెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు,కాంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీమతి. కల్పన ఏకాంత్ గౌడ్ గారు,శ్రీమతి.బాష్పక నాగమణి గారు మరియు నాయకులతో కలిసి పేదలకు పంపిణీ చేసిన శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందని, ఈ పథకం ద్వారా తెలంగాణలో 89.95 లక్షల రేషన్ కార్డుదారులకు, 2.81 కోట్ల మంది లబ్ధిదారులకు లబ్ధి. రాష్ట్రంలోని పేదలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ప్రజాప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందించబోతోందని అన్నారు.రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేసేందుకు ఏడాదికి 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం, ఏడాదిలో రెండు సీజన్లలో సేకరించే సన్నధాన్యాన్ని బియ్యంగా మార్చి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పంపిణీ చేసేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్వల భాస్కర్, ముకన్న, దొరపల్లి పరుశురాములు ,సంగి విజయ, కచ్చిగల రమేష్, రాఘవులు, దండే శీను, సూర్య ప్రకాష్రావు, దుర్గారాణి, వెంకటస్వామి సాగర్,నాగుల మల్లేష్,బోడ అశోక్,శాంసన్,బోడ ఎల్లంతం, షేక్ హయ్యద్,ఎండి యూసుఫ్, వెంకన్న, కుమార్ యాదవ్,ఏక్ నాథ్, విష్ణు, ఎరుపుల శీను, శాంతమ్మ,పిల్లి నాగమణి, షాలిని,ఎస్పీ జితేందర్, సంపంగి యాదగిరి, వెంకట్, జ్యోతి, స్వప్న, అంబిక తదితరులు పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ జోన్ లో వివిధ కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటు సుధీర్ బాబు ఐపీఎస్

ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి



రాచకొండ పోలీస్ కమిషనరేట్, ఆధ్వర్యంలో 860 సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ ఎల్బీనగర్ జోన్ పరిధిలోని వివిధ కాలనీలలో, సీసీ కెమెరాల ఏర్పాటు కు సహకరించి, ఏర్పాటుచేసిన కాలనీ, నాయకులకు కార్యకర్తలకు, ప్రజలకు ముందుగా అభినందనలు, తెలియజేశారు ఒక్క సీసీ కెమెరా, 100 మందితో, సమానం, యాక్సిడెంట్, చోరీలు, అనేక రకాల, అసాంఘిక కార్యక్రమాలు సీసీ కెమెరా ద్వారా పసికట్టే చక్కటి అవకాశం మనకు దక్కుతుంది, కాబట్టి సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు ఫోక్సో చట్టం గురించి వారి పైన విధించిన కేసుల గురించి కూడా వివరించారు, నగర బహిష్కరణ, కార్యక్రమం, రాచకొండ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఇద్దరు వ్యక్తులపై ప్రయోగించడం జరిగినది అని తెలియజేశారు. రాజేష్ 33 సంవత్సరాలు మెంటల్ రాజేష్ 19 కేసులు మరియు నాలుగు మర్డర్లు ఉన్నాయని సెక్షన్ 26 (1) సిటీ యాక్ట్ ప్రకారం నగర బహిష్కరణ చేస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు సురేందర్ సూరి మోహన్ రౌడీషీటర్ల పై 21 కేసులు మర్డర్లు పాటు మీర్పేట్ కి సంబంధించిన వ్యక్తి కూడా సెక్షన్ 26 (1) సిటీ యాక్ట్ ప్రకారం నగర బహిష్కరణ చేస్తున్నామని అన్నారు అనంతరం ఉత్తర్వులు జారీ చేస్తూ రాచకొండ సి పి సుధీర్ బాబు అన్నారు మరల నగరానికి వచ్చిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు నగరంలో నేరస్తులకు స్థానం లేదని ఈ సందర్భంగా రాచకొండ సిపి తెలియజేశారు నేరస్తులకు 41 మందికి జైలు శిక్ష విధించాము, ఫోక్సో కేసులలో 9 కేసులు విధించాము అని తెలియజేశారు, సీసీ కెమెరాలు ఏర్పాటు మన తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా జరిగింది అని గుర్తు చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించండి ఆనందంగా జీవించండి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో, వనస్థలిపురం ఏసీబీ, కాశి రెడ్డి , ఎల్బీనగర్ ఏసీబీ కృష్ణయ్య ఎల్బీనగర్ జోన్ పరిధిలో సిఐ లు, ఎస్సైలు కాలనీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలు బ్రాండ్ ప్రచారకర్తగా నాని

హైదరాబాద్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :




ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిన ఐటిసి లిమిటెడ్ యొక్క ఆశీర్వాద్ మసాలాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి తమ బ్రాండ్ అంబాసిడర్గా టాలీవుడ్ నేచురల్ స్టార్ నానిని ఎంచుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఈ బ్రాండ్ తన ప్రాంతీయ ప్రచారంలో భాగంగా 'దమ్ముమీదే, స్టార్ మీరే' అంటూ కొత్త టెలివిజన్ వాణిజ్య ప్రకటన(టీవీసీ)ను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ స్పైసెస్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా మాట్లాడుతూ జీవితాతీత ఆకర్షణకు చిరునామాగా నిలిచే నాని, ఆశీర్వాద్ మసాలాల యొక్క ప్రధాన విలువలైన ఆకర్షణీయమైన, శక్తివంతమైన, అద్భుతమైన రుచి, పూర్తి స్థాయి దమ్మును సంపూర్ణంగా ప్రతిబింబిస్తారన్నారు. తన నటనతో ప్రేక్షకులను నాని ఆకర్షించినట్లే, ఆశీర్వాద్ మసాలాలు ప్రతి వంటకాన్ని శక్తివంతమైన రంగు సాటిలేని రుచితో ఉన్నతీకరిస్తాయని అన్నారు. ఈ భాగస్వామ్యంతో బ్రాండ్ ఈ ప్రాంతంలోని వినియోగదారులతో తమ అనుబంధాన్ని మరింతగా పెంచుకోవడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అదే సమయంలో మసాలాల విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోనున్నట్లు వెల్లడించారు. తరతరాలుగా తెలుగు వంటకాలు ఆకర్షణీయమైన రుచులు, సుగంధ ద్రవ్యాలు సిగ్నేచర్ 'తెలుగు కారం'తో వృద్ధి చెందాయని, తమ విస్తృత శ్రేణి అధిక-నాణ్యత, ప్రామాణికమైన మసాలాల ద్వారా ఈ పాకశాస్త్ర వారసత్వాన్ని ఆశీర్వాద్ మసాలా గౌరవిస్తుందన్నారు.

# ఆదర్శ నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ చేవెళ్లలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





- జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన సిపిఐ పార్టీ, అంబేద్కర్ సంఘం, బిజేఆర్ యూత్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు

చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):

భారత తొలి ఉప ప్రధాని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వాతంత్ర సమరయోధుడు సంస్కరణల యోధుడు బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలను చేవెళ్లలో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చేవెళ్ల బిజేఆర్ సంఘ నాయకులు, సిపిఐ పార్టీ, చేవెళ్ల మార్కెట్ కమిటీ,అంబేద్కర్ సంఘం, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం, బిజేఆర్ పారామెడికల్ విద్యార్థులు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బిజెఆర్ యూత్ నాయకులు కళాశాల విద్యార్థులు జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... దేశ స్వతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. కుల రహిత సమాజం కోసం తన జీవితాంతం కృషి చేశారన్నారు. సమ సమాజ స్థాపన కొరకు తన వంతు కృషిచేసి ప్రపంచ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడిచి ఆయన ఆశ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, వైస్ చైర్మన్ రాములు, మల్లేష్, సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు ప్రభాకర్, శ్రీనివాస్, వినోద్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్తయ్య, జనార్దన్, గణపురం నరేందర్, హనీఫ్, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, బి జె ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నర్సింగ్ రావు, చేవెళ్ల మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, కొజ్జంకి యాదయ్య, దుర్గాప్రసాద్, మాణిక్యం, శర్వలింగం, శివ, సత్యం, సిపిఐ నాయకులు సత్తిరెడ్డి, ఆంజనేయులు, చారి, ప్రభు, అబ్దుల్ గని, ఎల్లన్న, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు పాలకులు మారిన ఫలితనము లేదంటూ విమర్శలు

- ద్విచక్ర వాహనదారుల ఇబ్బందులు

తాండూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి:-

ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు అంటూ వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. తాండూర్ మండలం కరన్ కోట్ రోడ్డు మార్గంలోని గౌతాపూర్, గోపాన్ పల్లి గ్రామాల మధ్య పాడైపోయిన రోడ్డుతో ప్రయాణం సాగించడం ఎలా అంటూ ప్రశ్నిస్తున్నారు. గతంలోని పాలకు లు సైతం రోడ్డు నిర్మాణం కోసం మరమ్మత్తు పనులు చేపట్టామని ఫోటో లకు ఫోజులిచ్చి మర్చిపోయారు. అదే తీరు ప్రస్తుతం కూడ కనిపిం చడంతో విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. తాండూర్ పట్టణానికి వచ్చి పోయే ద్విచక్ర వాహనదారులు, ఆటోలలో ప్రయాణించే వాహన దారులు కళ్లల్లో దుమ్ము నిండిపోయి ఇబ్బందులకు గురవుతున్నామని చెప్తున్నారు. భారీ వాహనాలు వెళ్లే సమయంలో కంకర డస్ట్ నుండి వచ్చే దుమ్ముతో ముందుకు వెళ్లలేని పరిస్థితి దాపురిస్తుందని వాహన దారులు చెప్తున్నారు. కేవలం కిలోమీటర్ కు పైన ఉన్న ఈ రోడ్డును బాగు చేసేది ఎవ్వరు అని పాలకులు అధికారుల వైపు ఎదురుచూస్తున్నారు ప్రజలు. సిమెంట్ కంపెనీలకు వెళ్ళే భారీ వాహనాల రాక పోకలతో ఆ ప్రదేశమంతా పొగ మంచుతో కూడినట్లు కనిపిస్తుంది. ఈ రోడ్డు మార్గం నా వెళ్లడం కంటే



గౌతాపూర్ గ్రామంలోనికి వెళ్లే చిన్న పాటి దారినే ఎంచుకుంటున్నారు వాహన దారులు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి ఆ రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు. మరోవైపు ఆర్ అండ్ బి శాఖ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు గతంలో చిన్నపాటి మరమ్మతులు ఉన్న ఆర్ యండ్ బి శాఖ అధికారులు స్పందించి మరమ్మ త్తు పనులు చేయించేవారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. అసలు ఆర్ యండ్ బి శాఖ పని చేస్తుందా లేదా అనే అను మానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ వంటి మహనీయుల ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శం

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జైపాల్

మోమిన్ పేట్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)




డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ వంటి మహనీయుల ఆశయాలు చాటించినా మార్గదర్శకత్వం నేటి సమాజానికి అతి ముఖ్యమైన మార్గదర్శమని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జైపాల్ అన్నారు శనివారం బాబు జగ్జీవన్ రావ్ 117 జయంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని పాత బస్టాండ్ లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిని పలువురు నాయకులు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అన్యాయానికి అసమానతలకు ఎదురుగా నిలబడి సామాజిక న్యాయం సాధనకు జీవితాంతం పోరాడిన బాబు జగ్జీవన్ రావ్ సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశయాల కోసం కృషి చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆ శిరెడ్డి కాంగ్రెస్ నాయకులు సుభాష్ గౌడ్ అంబేద్కర్ సంఘ అధ్యక్షులు నర్సింలు చంద్రకాంత్. లక్ష్మారెడ్డి సురేష్ రవి కాంతారావు మోహన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలోని దేవరంపల్లి గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి



మోమిన్ పేట్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)

దేవరంపల్లి గ్రామంలోడాక్టర్ బాబు జగ్జీవన్ రావు జాతీయ వేడుక లు గ్రామంలో ఎంతో సంతోషంగా జరిపారురామ్ యూత్ వ్యవ స్థాపక అధ్యక్షులు ఎం మానేయ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పాల్గొన్నారు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి బాలరాజు గారు ఫీల్డ్ అసిస్టెంట్ బుజేందర్. కాంగ్రెస్ పార్టీ వికారా బాద్ జిల్లా సాంస్కృతిక సేన వర్కింగ్ ప్రెసిడెంట్ కావలి నరసింహు లు బీజేవైఎం మల్లేశం కార్యవర్గ సభ్యులు కే నర్సింలు ఎస్ పాండు గుండయ్య సాయిలు వెంకటయ్య రవీందర్ మైసయ్య ప్రసాద్ బైండ్ల శేఖర్ పి భాస్కర్ ఆర్ అనదం కె బిక్షపతి ఎం మల్లేశం టీ మానేయ ఏ అబ్రహం ఏ ప్రభాకర్ యువజన సంఘం మిత్రులు గ్రామ పెద్దలుఈ కార్యక్రమంలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఉపాధి కూలీలే డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతికి ఆదర్శం




మోమిన్ పేట్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి )

స్వతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలకు ప్రజలు ఎవరు రాక ఉపాధి కూలీలు ఆదర్శంగా నిలిచారని పంచాయతీ సెక్రెటరీ వెంకట్ రెడ్డి కరోబా ర్ నర్సింలు అన్నారు మోమిన్ పేట్ మండల పరిధిలో గ్రామంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలకు గ్రామాలలో ప్రజలు ఎవరు రాక ఉపాధి కూలీలను ఆదర్శంగా తీసుకున్నామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

# నెంబర్ ప్లేట్ లేకుంటే చర్యలు తప్పవు

బషీరాబాద్ ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి



నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ పి శంకర్ అన్నారు. వికారాబాద్ జిల్లా బషీరా బాద్ మండల కేంద్రంలో శనివారం రోజు రైల్వే స్టేషన్ వెనకాల వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంలో ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్, బండికి సంబంధించిన పేపర్లు ఎలిమెంట్ కచ్చితంగా ఉండాలని సూచించారు. కొన్ని వాహనాలను తనిఖీ చేసినప్పుడు నెంబర్ ప్లేట్లు లేనివారికి చాలను కట్టి నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలని వారికి సూచించారు. తనిఖీ చేస్తున్న సమయంలో వానదారులు పోలీసులకు సహకరించాలి శాంతిభద్రతలకు వివాదం కలగకుండా చూడాలని అన్నారు.

## ఎమ్మెల్యే సారు సిసి రోడ్ వేసి ప్రజల సమస్యను పరిష్కరించండి

**- జుంటుపల్లి గ్రామస్తుల విజ్ఞప్తి**



యాలాల్ ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా యాలాల మండలం జుంటిపల్లి గ్రామంలో సిసి రోడ్లు సక్రమంగా లేకపోవడం వలన రోడ్లపైనే వర్షపు నీళ్ళు నిలిచి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని అదే గ్రామానికి చెందిన లక్ష్మప్ప మరియు గ్రామస్తులు తెలిపారు కొంతవరకు సిసి రోడ్ వేసి వదిలి వేయడం వలన మా ఇంట్లో ముందు నీళ్లు నిలిచి చెరువు ల్లాగా తలపిస్తున్నాయని రాత్రివేళ బయటికి వెళ్లాలంటే భయంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఇక్కడ రివల్సినా రోడ్డును కొందరు నాయకులు మరొకచోటికి తరలించి వారి ఇష్టం వచ్చినట్లుగా వేస్తున్నారని కాంగ్రెస్ నాయకులపై ఆరోపణలు చేశారు అనేక సార్లస్ రోడ్డు విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించు కోవడంలేదని అన్నారు

## పెద్దేముల్ ఇంచార్జ్ ఎంపీడీవో గా రతన్ సింగ్ బాధ్యతలు

తాండూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి :-



పెద్దేముల్ మండల పరిషత్ ఇంచార్జీ ఎంపీడీవోగా రతన్ సింగ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇంత వరకు ఎంపీడీవో గా బాధ్యతలు నిర్వహించిన జర్నప్ప శుక్రవారం పదవి విరమణ పొందారు. దీంతో ఆస్థానం కాలిగా ఏర్పడింది. పెద్దేముల్ ఎంపీఓ గా విధులు నిర్వహిస్తున్న రతన్ సింగ్‌కు అదనపు బాధ్యతలు అప్పగి స్తూ పెద్దేముల్ ఎంపీడీవో గా బాధ్యతలు అప్పగించిన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలకు ఎవరికి కూడా మంచినీటి సమస్య రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటానని చెప్పారు. మరోవైపు తాండూరు డిఎల్పి ఓగా కూడా అదనపు బాధ్యతలు ఉన్నట్లు చెప్పారు.పూర్తిస్థాయి ఎంపీడీవో నియామకం అయ్యేంతవరకు తాను పెద్దేముల్ ఇంచార్జ్ ఎంపీడీవోగా కొనసాగుతానని చెప్పారు.

## పరిగి ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

పరిగి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)

పరిగి పట్టణంలోని మిని స్టేడియంలో ఏర్పాటు చేసిన పరిగి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ (పిపిఎల్) సీజన్ -1ను శనివారం పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిగిలో ఉన్నత స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం మంచి విషయమని, పరిగి యువత క్రీడలలో రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతలు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి, బిఆర్ఎస్ నాయకులు అజ్జర్, వాజీద్ తోపాటు క్రీడాకారులు అక్రం హుస్సేన్, అక్బర్ హుసైన్, అమీరొద్దీన్, సయ్యద్ చాంద్, ముజీబ్, క్రికెట్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఫామ్ హౌస్ కు రాచ బాట రూ 60 లక్షలతో సిసి రోడ్డు పనులు పూర్తి

**-అడ్రస్ సేమ్ టు సేమ్**
**-జీవోల జారీతో లక్షల నిధులు విడుదల**
**-కోకట్ గ్రామం వేదికగా నిధులు పక్కదారి !**
**-అధికారులను తప్పుదారి పట్టించిన రాజకీయం**

తాండూర్ మార్చి 25 ప్రజా జ్యోతి :-



ప్రభుత్వ ఖజానాతో ఫామ్ హౌస్ కు రూ 60లక్షల ప్రజా ధనంతో ఎంచక్కా రాచ బాట నిర్మించుకున్నారు. పల్లెటూరి పైసలు పట్నంలోని తోటలకు వెళ్లేందుకు సీసీ రోడ్ల నిర్మాణం పనులు చేపట్టా రంటూ విమర్శలు వినిపిస్తు న్నాయి. ఒకే అడ్రస్ ను అడ్డగా మార్చుకుని రాజకీయ ప్రోద్బలంతో అక్రమంగా డబ్బులు కూడా గట్టుకోవడం కోసం పాలకులను అడ్డుపెట్టుకొని అడ్డదారులు వెతుక్కున్నట్లు విమర్శలు వెళ్లి వెతుతున్నాయి. తాండూరు పట్టణ శివారులోని కోకట్ గ్రామపంచాయతీ రెవెన్యూ భూభాగంలో కొందరు వ్యక్తులు అక్రమంగా (వెంచర్లు) ప్లాట్లు చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన వాళ్ళు ఉన్నారు. మరి కొందరేమో ఫామౌస్ లు తోటలు ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ ధనంతో సిసి రోడ్లు నిర్మించుకుంటున్నారని పలువురు విమర్శిస్తున్నారు. గత పాలకులు జీవో నెంబర్ 251/సిడిపి/పిఆర్ఆర్/ఎమ్మెల్యే నిధులు 2022-2023 ఏడాదిలో 27జూన్ 2023న రూ 5లక్షల వ్యాయంతో బ్రిలియంట్ స్కూల్ నుండి కానిస్టేబుల్ శివకుమార్ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం కోసం నిధులు విడుదలయ్యాయి. అలాగే కానిస్టేబుల్ శివకుమార్ ఇంటి నుండి ఆర్టీసీ నరసింహారెడ్డి ఇంటి వరకు ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం కోసం రూ 5 లక్షలు విడుదల చేశారు. ఆర్టీసీ నరసింహారెడ్డి ఇంటి నుండి పాషం రవి ఇంటి వరకు ఫార్మిషన్ రోడ్డు కోసం మరో రూ 5 లక్షల నిధులు మంజూరు చేశారు. అలాగే అన్నపూర్ణ అనే ఉపాధ్యాయు రాలి ఇంటి నుండి పాషం రవి ఇంటి వరకు ఫార్మిషన్ రోడ్డు కోసం రూ 5 లక్షలు మంజూరయ్యాయి. నరేందర్ ఇంటి నుండి పాషం రవి ఇంటి వరకు రూ 5 లక్షలతో ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం కోసం నిధులు విడుదల చేశారు. ప్రస్తుతం డిఆర్డిఏ,ఎంజి ఎన్ఆర్ఇజిఎస్, వికారాబాద్ జిల్లా సిసి రోడ్ల నిర్మాణానికి ఎల్ ఆర్ నంబర్ యంజి ఎన్ఆర్ఇజిఎస్ పనులు చెప్పటెందుకు 2024-2025 తారీకు న 15/2025, డేటెడ్ 13,03,2025 న అభివృద్ధి పనుల కోసం నిధులు విడుదలయ్యాయి. గతంలో కూడా ఓ నాలుగు ఇండ్ల పేరుతో రూ 30 లక్షల నిధులు విడుదల చేశారు.ఈ ఏడాది లో కూడ యాలాల మండలం కోకట్ గ్రామాన్ని అభివృద్ధి చేయడం కోసం రూ 60 లక్షల నిధులు విడుదల చేశారు. పట్టణ శివారు లోని కోకట్ వ్యవసాయ భూములలో క్రమ సంఖ్య 1 లో తెలిపిన విధంగా బంటు వేణు పొలం నుండి రుస్తుం కోకట్ గ్రామం అంటూ రూ 15 లక్షల నిధులు విడుదల చేశారు. రుస్తుమ్ ఇంటి నుండి పాషం రవి ఇంటి వరకు రూ 15 లక్షల నిధులు, మరోసారి సేమ్ అడ్రస్ రిపీట్ చేసి రూ 15 లక్షల నిధులు విడుదల చేశారు. రుస్తుమ్ ఇంటి నుంచి నరేష్ ఇంటి వరకు రూ 15 లక్షల నిధులు విడుదల చేశారు. కేవలం మూడు ఇండ్ల పేరుతో రూ 60 లక్షల నిధులు విడుదల చేసి సిసి రోడ్డు నిర్మించారు. ఇలా ప్రజాతనం వృధా చేశారంటూ బిజెపికి చెందిన నాయకులు సైతం ప్రభుత్వం విడుదల చేసిన జీవో కాపీలు చూపిస్తూ విమర్శిస్తున్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తులకు చివరి తేదీ 14 నాటికి అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు.

మోమిన్ పెట్ ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి)




శనివారం నాడు మోమిన్ పీఠం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తులు నిరుద్యోగులు ఈనెల 14 నాటికి అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని ఆమె అన్నారు. ముఖ్యంగా బీసీ. ఎంబీసీ. ఈబీసీ ఎస్సీ. ఎస్టీ.మైనార్టీస్. క్రిస్టియన్. తదితర కులాలలో అర్హులైన వారందరూ దరఖాస్తులు చేసుకోవాలని ఆమె అన్నారు. అర్హులైన నిరుద్యోగులు ఆధార్ కార్డు. రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీ కరణ పత్రం. కుల ధ్రువీకరణ పత్రము. వికలాంగులు సదరం సర్టిఫికెట్. పాస్ ఫోటో సైజ్ ఫోటోలు. వ్యవసాయ పథకాల కోసం పట్టా పాస్ బుక్ జిరాక్స్. వాహనాలు నడిపేవారు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ వంటి అవసరమైన పత్రాలను జత చేసి దరఖాస్తు రూపంలో ఆన్లైన్లో చేసిన కాపీలను ఎంపీడీవో కార్యాలయంలో ని రాజు యువ వికాస్ పతాకం కేంద్రంలో అందజేయాలని ఆమె తెలిపారు. నిరుద్యోగులలో యువతి యువకులు అర్హులైన వారు మాత్రమే దరఖాస్తులు చేసు కోవాలని అన్నరు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సొంత వ్యాపా రాలలో మంచిగా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు

## ఇరుకు ప్రయాణం సాగేదెలా రెండు వరుసల వాహనాలు రోడ్డుపైన పార్కింగ్

తాండూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి :-



తాండూరు పట్టణం నుండి రెండు కిలోమీటర్ల మేరకు వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు 66 ఫీట్ల సిసి రోడ్డును నిర్మించారు. రెండు వరుసలా రోడ్డులో భాగంగా ఇరువైపులా 33 ఫీట్ల మేరకు సీసీ రోడ్డును నిర్మించారు. వ్యాపార సముదాయాలు ఎక్కువగా ఉండడంతో రోడ్డుపైన రెండు వరుసల మేరకు ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసిన పట్టించుకునే నాధుడే లేదన్నట్లు కనిపిస్తుంది ఇక్కడి తీరు. భారీ వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నప్పటికీ ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో ట్రాఫిక్ నియమాలు మంట కలిసి పోతున్నాయని విమర్శలు ఉన్నాయి. ఇరువైపులా 33 ఫీట్ల రోడ్డుకు గాను కేవలం 12 ఫీట్ల రోడ్డు మాత్రమే రాకపోకలకు అనువుగా ఉంటుంది. ఇంత జరిగిన కూడా పోలీసులు గానీ అధికారులు, పాలకులు ఏ మాత్రం పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి.

# బాబు జగ్జీవన్ రామ్117వ జయంతి వేడుకలు

శేర్లింగంపల్లి ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి

టి జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ /ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతులు వెలిగించి వారి యొక్క సేవలను గుర్తు చేసినారు. ఘనంగా నిర్వహించినారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. దళిత జన బాంధవులు, సమతా వాది, సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని డా బాబు జగ్జీవన్ రామ్ అని డిపో మేనేజర్: మురళీధర్ రెడ్డి, సూపరిండెంట్: మహమ్మద్ ఇషాక్, ఏడిసి: బాలయ్య విజిలెన్స్ అధికారులు, డిపో సిబ్బంది, ఉద్యోగులు కండక్టర్, డ్రైవర్లు సోదరీ సోదరీమణులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఈ యొక్క కార్యక్రమంలో, డిపో మేనేజర్ మాట్లాడుతూ డా,, బాబు జగ్జీవన్ రామ్ మన యొక్క దేశానికి, చేసిన సేవల గుర్తు చేస్తూ , కార్మిక చట్టాలు తెచ్చారు, మహనీయులు చేసిన పోరాటాల వల్లనే, మనం



ఈరోజు శాంతియుతంగా, ఆనందంగా గడుపుతున్నామని, కార్యక్రమంలో అందరికీ తెలియజేశారు, కార్యక్రమంలో జాతీయ అంబేద్కర్ అవార్డు గ్రహీత, డా.,కె.అంబదాస్ మాట్లాడినారు. ఆర్.అనిల్, యం.మానయ్య, అధ్యక్షులు:యు.భూమయ్య,కార్యదర్శి:ఎల్.నార్య.కోశాధికారి:యం .సేవ్య బాబు రావు, లక్ష్మణ్, యుగేందర్, రాజయ్య, ప్రసాద్, నరసింహ పాల్గొన్నారు,

# ఇసుక ట్రాక్టర్లు పట్టుకున్న పోలీసులు

తాండూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి:-



తాండూర్ మండలం చంద్రవంచ గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను కరన్ కోట్ పోలీస్‌లు పట్టుకున్నారు. ఎస్సై విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ట్రాక్టర్ నెంబర్ టీజీ 34 ఏ 2746 గల ట్రాక్టర్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు అక్కడికి వెళ్లి పరిశీలించిన పోలీసులకు ఇసుక లోడుతో వస్తున్న ట్రాక్టర్ ను నిలిపి వేసి డ్రైవర్ పటేల్ కర్ణాకర్‌ను విచారించగా ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించమన్నారు. కాగ్నా నదిలో నుండి దొంగ తనంగా ఇసుకను ట్రాక్టర్ లో తీసుకొని వెళుతున్నానని స్వయంగా డ్రైవర్ ఒప్పుకున్నందున అట్టి ఇసుక ట్రాక్టర్ పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ పటేల్ కరుణాకర్ పై కేసు నమోదు చేశామని ఎస్ఐ వివరించారు.

# ఘనంగా పూర్వఛాత్రోపాధ్యాయుల, అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనం

పరిగి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)

పరిగి పట్టణంలో లక్ష్మీ శ్రీనివాస ఏసీ బ్యాంకెట్ హాల్లో పల్లవి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్, నంచర్ల గేట్ పూర్వ విద్యార్థులు 14 సంవత్సరాల ఉత్సవాలలో భాగంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి అలాగే మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన నిర్వహించారు. అనంతరం పూర్వ తెలుగు అధ్యాపకులు, జానపద కళాకారులైన మాలేలా అంజలయ్య సార్ ఇటీవల హఠాత్తుగా మరణించడంతో వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డీఎడ్ కళాశాల ప్రిన్సిపల్ బి ఎన్ గైడ్ పాల్గొనగా, విశిష్ట అతిథులుగా ప్రస్తుత పల్లవి విద్యాసంస్థల చైర్మన్ అనంత రెడ్డి, డైరెక్టర్ శేఖర్ రెడ్డి, అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి, అంజలయ్య, హనీఫ్, సురేష్ పాల్గొని అప్పటి జ్ఞాపకాలను చాత్రో పాధ్యాయులు అధ్యాపకులు మాట్లాడుతూ 14 సంవత్సరాల తర్వాత ఒక్కొక్కరు ఒక్కొక్క రంగంలో స్థిర పడటం ముఖ్యంగా చాలామంది ప్రభుత్వ ఉద్యోగం సాధించి ఉన్నతమైన స్థానంలో నిలిచిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అతిథులకు, ఛాత్రోపా



ధ్యాయులకు మెమెంటో సాలువాలతో సన్మానించారు. ఆటలు పాటలతో ఉత్సాహం, ఉత్తేజంతో ఉదయం నుండి సాయంత్రం వరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఎరన్ పల్లి శ్రీనివాస్, రజిని, రాజ్ కుమార్, బాలకృష్ణ, రేవతి, పవిత్ర, స్వాతి, ఝాన్సీ, లక్ష్మీదేవి, శ్రావణి, శ్రీకాంత్, విజయ వర్ధన్, నర్సింలు, మోహన్ గాంధీ, బాబు, నవీన్, రవి,శ్రీనివాస్, శ్రీకృష్ణ, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# సూచిక బోర్డు లేక గోతిలో పడ్డ కారు

## -కాంట్రాక్టర్ పై ఫిర్యాదు చేసిన కార్ ఓనర్



తాండూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి :-

జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తాండూరు నుండి చించోళ్లి రోడ్డు మార్గంలోని అల్లాపూర్ గ్రామ సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న వంతెన వద్ద ఏ విధమైన సూచిక బోర్డు లేక పోవడంతో నిర్మాణంలో ఉన్న గుంతలోకి టిఎస్ 34 డి 0041 కారు దూసుకు పోయిందని తాండూర్ పట్టణం ఇంద్ర నగర్ కు చెందిన పాలెం నరేష్ అనే వ్యక్తి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఇలా జరిగిందని కరన్ కోట్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఎస్సై విఠల్ రెడ్డి వెల్లడించారు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం జాతీయ రహదారి కావడంతో ఎదురుగా వస్తున్న వాహనాల వెలుతురులో రోడ్డు సరిగ్గా కనిపించలేదని పోలీసులకు వివరించినట్లు ఎస్సై చెప్పారు. తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామం నుండి తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు వెల్లడించారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

చౌడాపూర్ మండల్ ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 05 :

వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలోని బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మన ప్రియతమ నేత గొప్ప సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలను చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పరిగి అశోక్ మరియు గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రభు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మాట్లాడుతూ భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ కుల వివక్షను అంటరానితనాన్ని రూపుమాపాలని సమానత్వం కోసం ఆలిండియా డిప్రెషన్ క్లాస్ సంఘంను స్థాపించడం జరిగింది. భారతదేశంలో కరువు సంభవించినప్పుడు ఆహార కొరత సమయంలో భారత వ్యవసాయ శాఖ మంత్రిగా అదనపు బాధ్యతలు మోస్తూ భారత ప్రజలకు సరిపడా ఆహారాన్ని ఉత్పత్తి చేసే హరిత విప్లవ వ్యవస్థను ఏర్పాటు చేసిన గొప్ప



సంఘసంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన మండల నాయకులు,వివిధ గ్రామాల ప్రజలు,అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మార్పీఎస్ మండలం అధ్యక్షుడు యుద్దాల జైపాల్ ను సన్మానించిన హ్యూమన్ రైట్స్ మండల్ ప్రెసిడెంట్ లక్ష్మణ్.



మోమిన్ పెట్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు యుద్దాల జైపాల్‌ను సన్మానించిన హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జైపాల్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి పూలదండ వేసి చాలువతో సన్మానించడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం అధ్యక్షుడు అనిల్ బొంబాయి డాక్టర్ కాశీనాథ్ తిరుమల ల్యాబ్ యజమాని అశోక్ తదితరులు పాల్గొనడం జరిగింది

## బంగారు పతకం సాధించిన భార్గవి

జహీరాబాద్, ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )



ఇటీవల మధ్యప్రదేశ్ రాష్ట్రం గ్వాలియర్ లో జరిగిన ఐఐఐటి అంతరాష్ట్ర క్రీడా పోటీలలో క్యారం బోర్డులో జహీరాబాద్ పట్టణమునకు చెందిన ఎలుగొండ వెంకటేశం కుమార్తె ఎలుగొండ భార్గవి బంగారు పతకం సాధించారు. తమిళనాడు రాష్ట్రంలోని తిరుచి ఐఐఐటిలో భార్గవి చదువు తున్నారు. మొట్ట మొదటి సారిగా బంగారు పతకం సాధించిన భార్గవికి జహీరాబాద్ పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గడ్డం జనార్దన్ అభినందనలు తెలిపారు. మన తెలంగాణ రాష్ట్రంలో జహీరాబాద్ నియోజకవర్గం విద్యార్థిని కావడంతో ఎనలేని ఆనందంతో మన జహీరాబాద్ విద్యార్థిని క్రీడా పోటీలో బంగారు పతకం సాధించి నందుకు హర్షం వ్యక్తం చేశారు. మరియు భవిష్యత్తులో కూడా భార్గవి ఇంకా అనేక బంగారు పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

## లోకల్ బాడీ వైపు...యువత చూపు,



ధారూర్ ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని నాగసమందర్ గ్రామంలో రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లో పోటీ చేసేందుకు యువకులు అంతర్గతంగా ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.అంతర్గతంగా గ్రామంలో తిరుగుతూ ఓటర్లతో మమేకమై వారి యొక్క అభిప్రాయాలను పరోక్షంగా తెలుసుకుంటున్నారు.అంతేకాకుండా గ్రామంలో సర్పంచ్ ఎంపీటీసీ ఎలక్షన్లో పోటీ చేసి గెలుపు పొందెందుకు జనాల్లోకి వెళు న్నారు.ముఖ్యంగా అధికార పార్టీ యువ నాయకులు అంతర్గతంగా పోటీలో ఉండేందుకు మొగ్గుచూపుతున్నారు.తమ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే... సోషల్ మీడియా విభాగంలో కీలకంగా పనిచేస్తున్న ఓ యువ నాయకుడు సర్పంచ్ లేదా ఎంపీటీసీ కి పోటీకి సిద్ధంగా ఉన్నట్లు తన సన్నిహితులతో కలిసి మద్దతు కోరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం,



ధారూర్ ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని నాగసముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు 2004 - 2005 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆరు నుండి పది తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు ఇన్ని సంవత్సరాల తర్వాత విద్యార్థులు అందరూ ఒకచోట కలుసుకొని ఒకరి కొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదివిన బడి నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతూ ఈరోజు వివిధ స్థాయిలలో ఉన్నామని గుర్తు చేసుకున్నారు. అనంతరం నాటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కోడంగల్ ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి న్యూస్ :

శనివారం రోజు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని కొడంగల్ అంబేద్కర్ కూడలియందు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యూనియన్ నాయకులు ఎస్.సోమశేఖర్. సుభాష్. అంబేద్కర్ తాలుక అధ్యక్షుడు. చెవిటి శ్రీనివాస్.ఉపాధ్యక్షులు లక్ష్మప్ప కాంగ్రెస్ నాయకులు.దాము.దస్తప్ప సాయిలు. అశోక్. నరసింహ. సంఘ సభ్యులు మొదలగు వారు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ వార్షికోత్సవం వేడుకలు

- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక నృత్యాలు
- విద్యార్థుల ను, ఉపాధ్యాయులను అభినందించిన తల్లిదండ్రులు

కొడంగల్, ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి న్యూస్:

మల్లేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ వార్షికోత్సవం వేడుకలు కొడంగల్ పట్టణంలోని కెయస్ వి ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు.మల్లేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుడు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినసిఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై జివి సత్యనారాయణ, మాజీ ఎంపిపి ముద్దప్ప దేశ్ ముఖ్, కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ గుప్తా, పిఎసిఎస్ ఛైర్మన్ శివకుమార్ గుప్త, యూత్ కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ ఎం.కృష్ణంరాజులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మల్లేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న న్యూజనరేషన్, నేతాజీ, లాహోటీలతోపాటు పలు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు పలువురిని అబ్బురిచాయి. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ, విద్యావ్యవస్థ



లో ప్రాథమిక విద్య కీలకమైందనీ, ప్రాథమిక దశలో విద్యార్థులను కంటికి రెప్పలా చూసుకోవడం చాలా గొప్ప విషయమనీ, ఇందులో ఉపాధ్యాయుల ఓర్పు నేర్పు వెలకట్టలేనిదనీ అన్నారు. మల్లేష్ ఎడ్యు కేషనల్ సొసైటీ అంచెలంచెలుగా విస్తరించడం గొప్ప విషయమని అభినందించారు. విద్యార్థులకు చదువు కేవలం మార్కులు, ర్యాంకులకు మాత్రమే పరిమితం చేయరాదని, సంస్కారవంతమైన, విలువలతో కూడిన విద్యనందించాలనీ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ల ప్రిన్సిపాల్ లు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ముదిరాజ్లను బీసీ 'డీ' నుంచి బీసీ 'ఏ' లోకి మార్చాలి

- రేవంత్ ప్రభుత్వానికి ముదిరాజుల అల్టిమేటం
- కోడంగల్ ముదిరాజ్ ముఖ్యనాయకుల సమావేశంలో జగన్ మోహన్ ముదిరాజ్

కొడంగల్ ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి న్యూస్ :

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ముదిరాజ్ కమ్యూనిటీని బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రతిపాదనను వెంటనే అమలు చేయాలని కొడంగల్ మండల కేంద్రంలోని ముదిరాజ్ భవన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముదిరాజ్ సంఘ రాష్ట్ర నాయకులు జగన్ మోహన్ ముదిరాజ్ గారు రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ముదిరాజులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఇందుకు సంబంధించి త్వరలో కొడంగల్ నియోజకవర్గంలో పెద్దఎత్తున ముదిరాజుల భహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఇందుకు ముఖ్య అతిథితులుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తామని వారు ఒప్పుకోకుంటే ప్రతిపక్ష నాయకుల ను



ఆహ్వానించి పెద్దఎత్తున ముది రాజుల సభ నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల ముదిరాజ్ సంఘ ముఖ్య నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద శంకరం పేటలో మారుమోగిన శ్రీరామ స్మరణ..

- రామాలయం పునః ప్రతిష్ఠ కొరకు ఇంటింటికి ఆహ్వానం....

పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

పెద్ద శంకరంపేట లోని రామాలయం పునర్నిర్మాణం కోసం పెద్ద శంకరంపేటలోని ప్రియాంక కాలనీలో ఆలయ కమిటీ బాధ్యులు ఇంటింటికి తిరుగుతూ శనివారం గుడి నిర్మాణంలో అందరి భాగస్వామ్యం కోసం ప్రతీ ఇంటి నుండి నిధి సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పెద్ద శంకరంపేట లోని పలు వార్డులలో సైతం ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఆలయ పునర్నిర్మాణం ఆహ్వాన పత్రిక అందించి, ఈ నెల 21,22 మరియు 23 తేదీలలో జరిగే మూడు రోజుల పునః ప్రతిష్ఠ ఉత్సవం లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుజ్జరి కనకరాజు.. ఆలయ కమిటీ బాధ్యులు జంగం శ్రీనివాస్. అలుగుల సత్యనారాయణ.. మురళీ పంతులు. సుభాష్ గౌడ్ కందుకూరి రవీందర్. ఆర్ఎన్ సంతోష్ కుమార్.. అన్నారం సత్య



నారాయణ.. గంగారెడ్డి. రాగం శ్రీనివాస్.. సర్వేశ్వర్ . విట్టల్ రెడ్డి.. డాక్టర్ అనిల్ .సీతారామారావు దేశ్పాండే.. ఫణి కుమార్ మల్లేశం సతీష్ గౌడ్.. శంకరయ్య లక్ష్మణ్ సంతోష్ కుమార్ అధిక సంఖ్యలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

## రాజీవ్ యువ వికాస్ పథకము నిరుద్యోగులకు వరం మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధన్సింగ్ నాయక్

కొడిపల్లి ప్రజా జ్యోతి ఏప్రిల్5

రాజీవ్ యువ వికాస్ పథకము నిరుద్యోగులకు వరం అని దీనిని యువత సద్వినియోగం చేసుకోవాలని ఏ ఆర్ ఆర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముడవత్ ధన్ సింగ్ అన్నారు శనివారం మండలంలోని విలేకర్లతో మాట్లాడుతూ నిరుద్యోగుల కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకము ప్రభుత్వము అమలు చేస్తుందన్నారు అర్హులైన యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు



## జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి మెదక్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**- భాజపా కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్**

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)

బాబు జగ్జీవన్ రామ్ ఆశలను ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,మాజీ మున్సిపల్ చైర్మన్,భాజపా కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్ అన్నారు.శనివారం బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా పట్టణ కేంద్రంలోని చిల్డ్రన్స్ పార్క్‌లో గల జగ్జీవన్ రామ్ విగ్రహానికి కాంగ్రెస్,భాజపా నేతలు వేరువేరుగా ఆయనకు ఘన నివాళులర్పించారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, రాజకీయవేత బాబు జగ్జీవన్ రామ్.భారత పార్లమెంటు లో ఎన్నో ఏళ్లు వివిధ మంత్రి పదవులతో పాటు,ఉపప్రధానిగా వ్యవ హరించిన నాయకుడు. అనగారిన జాతులను ఏకం చేసి రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి చెందింపజేసిన వ్యక్తి జగ్జీవన్ రామ్.అదేవిధంగా వారి కుమార్తె మీరా కుమారి స్పీకర్ గా ఉండి అనగారిన వర్గాల అణచివేత నుండి అభివృద్ధి దిశగా మార్చిన నాయకురాలు అని పేర్కొన్నారు.అనగారిన వర్గాలకు విముక్తి కోసం పోరాడిన వారందరికీ ఎప్పుడు రుణపడి ఉంటూ, వారి అడుగుజాడల్లో నడుస్తామని అన్నారు.



అనంతరం భాజపా కార్యవర్గ సభ్యుడు మురళి యాదవ్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలం దేశ స్వాతంత్రం.అందులో భాగంగానే స్వాతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని నివాళులర్పించడం జరిగింది. హక్కుల, కోసం స్వాతంత్రం కోసం, మానవ జీవన విధానం కోసం,ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి స్వాతంత్రాన్ని తెచ్చి పెట్టిన మహనీయులు.అలాంటి మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీసు కోవాలని కొన్నాడారు .కార్యక్రమంలో కాంగ్రెస్,భాజపా ఇరు వర్గాల నాయకులు పాల్గొన్నారు.

## దయగల తల్లి "శబరి మాత" మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి

**- 25వ రజతోత్సవ వేడుకలకు హాజరు**

**- భక్తిశ్రద్ధలతో రుద్ర చండీ హోమం**

జహీరాబాద్, ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )

కామారెడ్డి/తాడ్వాయి: సచ్చిదా నంద స్వరూపినిగా, శ్రీ రామభక్త పారాయునిరాలిగా జీవించిన కాలంలో లక్షలాది మంది భక్తులకు సనాతన ధర్మాల గురించి సంస్కృతి సాంప్రదాయా ల కోసం నాడు శ్రీ శబరీ మాత చేసిన కృషి అభినందనీయమని వారిని స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు మహా మండలేశ్వర్ సంగారెడ్డి జిల్లా బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ డాక్టర్ మహంత్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ పేర్కొన్నారు. శనివారం సద్గురు శబరి మాత శివైక్యం చెంది 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన "రజతోత్సవ" వార్షికోత్సవా నికి వారు ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వేద మంత్రాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. రుద్ర సహిత నవ చండీ హోమము, పూర్ణా హుతిలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ధార్మిక సభలో భక్తులను ఉద్దేశించి సిద్దేశ్వరానందగిరి మహారాజ్ ప్రవచనామృతాన్ని వినిపించారు. నేడు అత్యాధునిక టెక్నాలజీ పరంగా



అభివృద్ధి చెందామని నాడు సద్గురు శబరీ మాత భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పరంగా నాడే చెప్పిందన్నారు. లక్షలాది మంది భక్తులను సంపాదించు కుందన్నారు. నేడు రజతోత్సవ వేడుక లకు హాజరైనందుకు సంతోషిస్తున్నా నన్నారు. 1993లో నిత్య అన్నదాన ప్రారంభించారని నాటి నుంచి నేటి వరకు ఆశ్రమ నిర్వాహకులు రోజు 200 మందికి పైగా భక్తులకు నిత్య అన్నదానం చేస్తూ ఆకలి తీరుస్తున్నారు. శబరిమాత చేసిన సేవలు మరువలేని అన్నారు. ప్రతి ఒక్కరు అమ్మ చూపిన మార్గంలో నడుచుకోవాలని పిలుపు నిచ్చారు. తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక భక్తుల రాకతో శబరి సన్నిధి ఆధ్యాత్మిక శోభను సంతరించు కుంది.

## రాజకీయ వేదికగా పాఠశాల వార్షికోత్సవం అసౌకర్యానికి గురైన విద్యార్థులు

**- ఆరోపించిన మండల బిజెపి అధ్యక్షుడు హరీష్**

కొల్చారం (ప్రజాజ్యోతి)

ఘనపూర్ పాఠశాలలో గత రెండు రోజుల క్రితం జరిగిన యాన్యువల్ డే కార్యక్రమాన్ని రాజకీయ వేదికగా ఉపయోగించు కొని విద్యార్థులను ,తల్లిదండ్రులను మరియు ఉపాధ్యాయులను అసౌకర్యానికి గురి చేసారని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు హరీష్ ఆరోపించారు. శనివారం మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలకు వ్యతిరేకంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు హరీష్ మాట్లాడుతూ యాన్యువల్ ఓ గొప్ప వ్యక్తా లేదా ఒక ఉన్నత స్థాయి అధికారులను ఆహ్వానించి ప్రసంగిస్తే విద్యార్థులలో కొత్త ఉత్సాహంతో భవిష్యత్తుకు బాటలు వేసే విధంగా ఉండేదన్నారు. కానీ పాఠశాల వాతావరణాన్ని రాజకీయ కార్యక్రమం చేసి నాయకుల కోసం గంటల తరబడి విద్యార్థులను నిరీక్షంప చేయడం సరియైన విధానం కాదని హెచ్చరిం చారు . స్థానిక ఎమ్మెల్యే కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా ఎటు వంటి నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. కేవలం ప్రధాన మంత్రి శ్రీ పథకంలో మండల ప్రాథమిక పాఠశాల అభివృద్ధి చేయడం జరిగింది కానీ దీనిని అధికారులు గుర్తించలేక పోవడం ఏమిటో అర్థం కాలేదని మండల పార్టీ అధ్యక్షుడు హరీష్ వాపోయారు. అలాగే ఇపుడు ప్రధానమంత్రి గరీబ్ అన్న యోజన కింద ఇస్తున్న రేషన్ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాన్ని ప్రజలు గ్రహిస్తారని



తెలిపారు. అలాగే హామీ ఇచ్చిన గ్యారెంటీలను తెలంగాణలో అమలు కాలేదని ప్రజలలో ఉన్న ఆగ్రహాన్ని తొలగించుకోవడానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కేంద్రం నుంచి ఇస్తున్న అవి మేము ఇస్తున్నామని సన్న బియ్యం సైతం మేమే ఇస్తున్నామని చెప్పుకోవడం శోచనియమన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు హరీష్ తో పాటు మాజీ మండల అధ్యక్షులు దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, గిరిజన మోచ మండల అధ్యక్షులు కేతావత్ ఫుల్ సింగ్, మండల ఉపాధ్యక్షులు రాజుగారి కృష్ణ, మండల సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, రవి గౌడ్, వెంకట్ మరియు ఎనగండ్ల బూత్ అధ్యక్షులు శివ,రాంపూర్ బూతు అధ్యక్షులు కృష్ణ, మాదాపూర్ బూత్ అధ్యక్షులు శేఖర్ మరియు నాయకులు బైకరం మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణ మహోత్సవమును విజయవంతం చేయండి

**-ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి**

చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 05 :



వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోప్రతి సంవత్సర మాదిరి వైభవంగా నిర్వహించే సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను ఆదివారం రోజు అంగ రంగ వైభవంగా నిర్వహిస్తామని అట్టి సీతారాముల కళ్యాణ మహోత్సవమును చౌడపూర్ గ్రామ ప్రజలు మండల ప్రజలు భారీ ఎత్తున పాల్గొని కళ్యాణ మహోత్సవ మును విజయవంతం చేయాలని సూచించారు. కళ్యాణం తదనం తరం స్వామివారి అన్న ప్రసాద కార్యక్రమం, అఖండ భజన కార్యక్రమాలు జరుగును కావున భక్తులు భక్తిశ్రద్ధల తో పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులై విజయ వంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ప్రెస్ మీట్ ద్వారా తెలియజేయడం జరిగింది.

## ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుక



కొడంగల్ ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి న్యూస్ :

స్థానిక MPDO కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ అసి స్టెంట్ బాలకృష్ణారెడ్డి, ఎంపీ ఓ జైపాల్ రెడ్డి, టీఎన్జీవో తాలుకా అధ్యక్షుడు. కొండన్న.మరియు కార్యాలయ సిబ్బందితో పాటు బాబు జగ్జీవన్‌రామ్ సంఘం అధ్యక్షుడు. కృష్ణంరాజు. రమేష్. జగన్మోహన్, అశోక్ , తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాలతో ప్రకృతికి, ప్రజలకు చాలా అనర్థం

**ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో చిట్లపల్లి గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలపై ర్యాలీ:**




కొడంగల్ ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి న్యూస్ :

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో వేసవి స్పెషల్ క్యాంప్ లో భాగంగా శనివారం రెండవ రోజు చిట్లపల్లి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి వైస్ ప్రిన్సిపల్ రాఫియా ఖనమ్ మాట్లాడుతూ సమాజం లో ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ప్రభుత్వ నిబంధన ల మేరకు తయారైనటువంటి ప్లాస్టిక్ వస్తువులను ను మాత్రమే ఉపయోగించాలని, సమాజంలో ప్లాస్టిక్ వాడకం పై యువత దే కీలక పాత్రని ప్లాస్టిక్ వాడకం పై ప్రజలలో చైతన్యం తీసు కురావడానికి చాలా అవసరమని ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే రోగాల గురించి తెలియజేశారు కార్యక్రమంలో అధ్యాపకులు ఆర్. శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సోమ్లా మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం'కమనీయం

**- నేడు నస్తిపూర్ గ్రామంలో సీతారామచంద్ర స్వామి కళ్యాణం**



**నర్సాపూర్/హత్నూర (ప్రజాజ్యోతి)**

శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా ఆదివారం నస్తీపూర్ గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం వైభవంగా జరగనుంది. రామయ్య కళ్యాణం కోసం ఆలయం అంగరంగ వైభవంగా ముస్తాబయింది.రాముల వారి కళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్య లో హాజరయ్యి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ అర్చకులు మాణిక్యం కోరారు.

## నర్సాపూర్ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ఘనంగా జన్మదిన వేడుకలు...

**-భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ నాయకులు**



**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 5**

నర్సాపూర్ ముద్దుబిడ్డ శాసన సభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం వెల్దుర్తి మండలకేంద్రంలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంచ భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకురాలు సునీత రెడ్డి అని, ఆమె కలకాలం జీవించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకుడు కోదండ కృష్ణ గౌడ్, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రమేష్ చందర్, పాల్వంచ శేఖర్, జెగ్గ అశోక్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంటరాని వారి అభ్యున్నతికి జీవితాన్ని ధారపోసిన బాబు జగ్జీవన్ రామ్..!

**వెల్దుర్తి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 5.**



భారత తొలి దళిత ఉప ప్రధాన మంత్రి, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని వెల్దుర్తి మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాల యాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల కార్యాలయాలలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొని యాడారు.స్వాతంత్ర్య సమర యోధులు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు.

## ప్రతి పేదవాడు సన్న బియ్యం తినడం ప్రజాపాలన లక్ష్యం మండల అధ్యక్షులు మల్లేష్ గౌడ్

**కొల్చారం (ప్రజాజ్యోతి)**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టినటువంటి సన్నబియ్యం ప్రతి వారికీ లబ్ధి చేకూర్చే విధంగా నిబద్ధతగల నిజాయితీగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా పనిచేస్తామని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశం గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం కొల్చారం మండలం కిష్టాపూర్ గ్రామంలో సన్న బియ్యం ప్రజా పంపిణీ పథకంలో భాగంగా లాంఛనంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పేదవాడి శ్రీ మంతుడు లాగా సన్నబియ్యం తిని వాళ్ళు ఆనందంగా గడపాలనే కృత నిశ్చయంతో ప్రవేశపెట్టి పథకాన్ని ప్రారంభించడం మాకెంతో సంతోషంకర విషయ మని ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రతి పేదవాడు ఆకలి లేకుండా చూడడమే ప్రజాపాలన ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా ముందు పోతున్న మా ప్రజాపాలన నడిపిస్తున్న రేవంత్ రెడ్డి అలాగే సహచర మంత్రివర్గ సభ్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి,జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు కొండా సురేఖ, జిల్లా మంత్రివర్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా కిష్టాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుల వెంకటయ్య, కమ్మరి భాస్కర్, నవీన్, యాదగిరి, జీవన్ ,ఆకేం శ్యామ్, అరికెల బాలకృష్ణ. గ్రామ పెద్దలు తాజా మాజీ సర్పంచ్ గోదావరి ,కర్రె నారాయణ, నెల్లి మల్లేశం, శేర్ పల్లి రాజయ్య, కాశమ రాములు, ఎంచర్ల శేఖర్, సాదుల ప్రసాద్, వడ్ల చంద్రశేఖర్, ఎంబరీ శేఖర్, పెద్ది పోచయ్య, డీలర్ దుర్గయ్య మల్కే ప్రవీణ్ ,మల్కే కృష్ణ తుపాకిషన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన దళిత సంఘాల నాయకులు

**అందోలు, ఏప్రిల్05 (ప్రజాజ్యోతి):**



స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా దళిత సంఘాల నాయకులు ఘన నివాళులు అర్పించారు. శనివారం జోగిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జీవితం మనకు స్ఫూర్తిదాయకం అని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయన్నారు. పేద కుటుంబంలో జన్మించిన ఆయన అత్యున్నత స్థాయికి ఎదిగారని, దేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఆయన చేసిన నిస్వార్థ సేవ ఆధునిక సమాజానికి మార్గదర్శనం అన్నారు. సుదీర్ఘ కాలం మంత్రిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం, దళితుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని ఆ మహనీయుని ఆశయాలను నెరవేర్చే దిశగా మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మల్లేశం మాలమనాడు జోగిపేట టౌన్ అధ్యక్షుడు పెంద గోపాల్, జోగిపేట పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటా చెక్కులు పంపిణీ చేసిన ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి



**కొల్చారం (ప్రజాజ్యోతి )**

మండలానికి మంజూరైన 11 మంది లబ్ధిదారులకు 6,75 వేల విలువగల చెక్కులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో కొల్చారం మండలంలోని పలు గ్రామాలలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కొంగోడు .ఏనగండ్ల సంగాయి పేట ,రాంపూర్, ఏటిగడ్డ మాందాపూర్, కొల్చారం, వరిగుంతం గ్రామాలకు సంబంధించిన చెక్కులను ఆయా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎన్నికలలో ఓటమి చెందిన ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టసుఖాలను ఆదుకుంటానని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా రెవిన్యూ, పోలీసు, హాస్పిటల్ పరంగా గాని ఏదైనా స్థానిక



నాయకులు వారి సహకారంతో ముందుకు వెళ్లాలని లేనిచో తమ దృష్టికి తెచ్చినట్లయితే ఆ సమస్యను వెనువెంటనే పరిష్కరించి ప్రజలకు అందు బాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, ఎల్లు గారి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి మరెల్లి అనిల్, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి . మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి ,సీనియర్ నాయకులు దేవన గారి శేఖర్, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ బాలరాజ్ ,రంగంపేట సింగిల్ విండో డైరెక్టర్ ప్రవీణ్ రెడ్డి, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షులు గొండ కృష్ణ పిఏసిఎస్ డైరెక్టర్ దుర్గేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు వెంకట్ గౌడ్ రాజు కిష్టయ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గంప లక్ష్మణ్ మన్నె కిష్టయ్య దాది సైకిల్ పోతంశెట్టిపల్లి మాజీ సర్పంచ్ నాగరాణి నరసింహులు ఆగం గౌడ్ మాజీ సర్పంచ్ బద్యానాయక్ రవితేజ నియోజకవర్గం అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ కుమార్ ఎన్ఎస్ఈఐ నాయకులు హరీష్ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలి

చేర్యాల ప్రజాజ్యోతి :

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో అనేక మార్పులు తెచ్చి వ్యవసాయ కూలీలను పనులకు దూరం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టే విధంగా వ్యవసాయ కార్మికులు ఐక్యమై ఈ ప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. శనివారం రోజున మండలంలోని చిట్యాల గ్రామంలో పనులు నిర్వహిస్తున్న కూలీలను పని ప్రదేశంలోకి వెళ్లి వారి సమస్యల ను అడిగి తెలుసు కోవడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో యాంత్రికరణ పేరుగుతున్న ఈ తరుణంలో కూలీలకు పని దొరకడం లేదనే ఉద్దేశంతో 20 సంవత్సరాల క్రితం వామపక్షాల పోరాట ఫలితంగా అప్పటి యూపీఏ ప్రభుత్వం సదుద్దేశంతో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ చట్టం ప్రకారం పని చేసిన 15 రోజుల్లో కూలీలకు కూలి డబ్బులు చెల్లించాలని, పనిముట్లు పని ప్రదేశంలో మంచినీరు ,ఫస్ట్ హెడ్ బాక్స్, కూలీల పిల్లలను ఆడించేందుకు ఆయా సౌకర్యము, గడ్డపార సానా పెట్టడానికి చార్జీలు, ఏ రోజు ఎంత పని చేశారు ఎన్ని డబ్బులు వచ్చాయి అని తెలిపే పే స్లిప్పులు, ఎండాకాలంలో పని చేసినందుకు సమ్మర్ అలవెన్సెస్ ఈ రకమైన సౌకర్యాలను ప్రభుత్వం అందించేది. ప్రస్తుతం ఇందులో ఏ ఒక్క దాన్ని అమలు చేయకుండా చేసిన పనులు సకాలంలో ఇవ్వకుండా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తూ రెండు పూటలా కూలిలను ఫోటో తీసే సిస్టం తెచ్చి కూలీలను తమంతట తామే పనిలోకి రాకుండా వేధింపులకు గురి చేస్తున్నారని గ్రామంలో జాబు కార్డు వారందరికీ పూర్తిస్థాయిలో పనులు కల్పించడం లేదని ప్రస్తుతం రెండు నెలలైనా చేసిన పనులకు



కూలీలకు కూలి డబ్బులు చెల్లించడం లేదని గ్రామంలో పనులు చేయించే ఫీల్డ్ అసిస్టెంట్ కు మూడు నెలలు గడుస్తున్నా జీతాలు ఇవ్వడం లేదని ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు పై వ్యవసాయ కూలీలు ఏకమై పోరాటాలు నిర్వహిస్తే తప్ప ప్రభుత్వ విధానాల్లో మార్పు రాదని ఇందుకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కూలీలకు అండగా నిలుస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నిర్వహించే పోరాటాల్లో కలిసి రావాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు తీరును కూలీలకు అనుకూలంగా మార్చుకోవాలని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 600 రూపాయల కూలీ పెంచే విధంగా, ప్రతి కుటుంబానికి రెండు వందల పని దినాలను సాధించుకునేందుకు మండలంలోని కూలీలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొర్రె శ్రీనివాస్, మండల కమిటీ సభ్యుడు మల్కనీ ఎల్లయ్య, మేక భాగ్యలక్ష్మి, కుంట పోశవ్వ, బందిగా రేణవ్వ, స్వప్న, లక్ష్మి, రజిత, కిష్టయ్య, యాదయ్య, చిన్న ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

చేర్యాల ప్రజాజ్యోతి:

సిద్దిపేట జిల్లా చేర్యాల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ -టి ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద డా. బాబూ జగ్జీవన్ రామ్ 118 జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధాని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాలకు అభ్యున్నతి కోసం ఎంతగానో శ్రమించాడు అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య రామగళ్ల నరేష్ మల్లిగారి నర్సింలు శ్రీనివాస్ గద్దల మహేందర్ రమేష్ ముస్త్యాల రాజేశ్వర్ చుంచుయాదగిరి పోశెట్టి



భాస్కర్ భూమిగారి విజయ్ గంధమల మహేష్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రవీంద్ర దర్పన్ వార్షికోత్సవ వేడుకలు

అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)

రవీంద్ర భారతి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు కుంట్లూరు రోడ్డు లోని ఎం జె ఎన్ ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరి ని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా మేనేజింగ్ డైరెక్టర్ రేవంత్, ప్రమీల, డివిజనల్ ఇంచార్జ్ క్రాంతి కుమార్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ తమ పాఠశాలలో విద్యనభ్యసించే ప్రతి విద్యార్థినీ విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తామని చెప్పారు. విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల పై




అవగాహన కల్పించేలా రవీంద్ర భారతి విద్యాసంస్థ ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులు ఆటపాటల్లో ప్రతిభ కనబరచి చదువులో రాణిస్తూ భావి భారత పౌరులుగా ఎదగాలన్నదే తమ ఆశయమన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నదే రవీంద్ర భారతి స్కూల్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర భారతి స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రవళిక, డీన్ ప్రమీల, రవీంద్ర, స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొనడంతో రవీంద్ర భారతి వార్షికోత్సవ వేడుకలు కనుల పండుగగా జరిగాయి.

## విద్యుత్ షాక్ తో యువకుడు మృతి



కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 05

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. బాలయ్య వాళ్ల పోచయ్య వయసు (32) సంవత్సరాలు కులం ముదిరాజ్ వృత్తి సెంట్రింగ్ మేస్త్రి శనివారం నాడు మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంట్లో నీళ్లు పట్టడానికి వెళుతున్నానని ఇంట్లో భార్యతో చెప్పి వెళ్లా డు.తర్వాత మధ్యాహ్నం అందాజ 1,50 గంటల సమయంలో నా కొడుకు అగు బాలయ్య వాళ్ళ నరేందర్ నా వద్దకు వచ్చి నాన్న మనం నూతనంగా నిర్మిస్తున్న ఇంట్లో గోడలపై నీళ్లు పట్టుచుండగా ప్రమాదవశత్తు రోడ్డు వద్ద ఉన్న వైరు ఎడమ చేయి అరచేతిపై కరెంటు షాక్ తగలగా కిందపడి స్పృహ కోల్పోయినాడు. అని తెలుపగా కుటుంబ సభ్యులము వెళ్లి చూడగా కిందపడి ఉన్నాడు. వెంటనే చికిత్స నిమిత్తం మెదక్ ప్రభుత్వాసుపత్రికి తీసు కొని పోగా మధ్యాహ్నం అందాజ రెండు గంటల సమయంలో డ్యూటీ డాక్టర్ చెక్ చేసి పోచయ్య మరణించాడని తెలిపాడు. నూతనంగా నిర్మిస్తున్న ఇంట్లో గోడలకు నీళ్లు పట్టుచుండగా విద్యుత్ షాక్ తగిలి పోచయ్య మరణించాడు. మరణం పై మాకు ఎవరిపై ఎలాంటి అనుమానం లేదని మృతుని భార్య చంద్రకళ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ గౌస్ వెల్లడించారు.

## ఇప్పలగూడెంలో సీఎం చిత్ర పటానికి క్షీరాభిషేకం

మర్కూక్ ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి )

రాష్ట్రంలో పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్న సందర్భం గా శనివారం మర్కూక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు మంద నాగిరెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేదవారు సన్నబియ్యం బువ్వ తినాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పని చేస్తుందన్నారు. జై భీమ్. జై సంవిధాన్ కార్య క్రమం ద్వారా గ్రామాల్లో రాజ్యాంగ పరిరక్షణ పై రిజర్వేషన్ల ఎత్తువేత కుట్ర పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగం పై అవగాహన కలిగి ఉండాలని కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తొగుటలో వ్యక్తి ఆత్మహత్య

తొగుట ఏప్రిల్05( ప్రజా జ్యోతి ):



సిద్దిపేట జిల్లా తొగుట గ్రామానికి చెందిన మేకల స్వామి (39) అనే వ్యక్తి ఉరి వేసుకొని శనివారం రేకుల ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలకు వెళ్తే. మేకల స్వామి కొంత కాలంగా మద్యా నికి బాని సై ఈ ఘాతుకానికి పాటుపడ్డాడు. మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో రేకుల రూమ్‌లో ఇనుప పైపుకు ఉరివేసు కొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## హమాలీలకు కార్మిక భవనం మంజూరు చేయాలి



చేర్యాల ప్రజాజ్యోతి :

హమాలీ కర్మికుల సంక్షేమం కోసం గ్రామంలో కార్మిక భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గ్రామంలో పర్యటించిన సందర్భంగా శనివారం ఆకునూరు గ్రామ కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. హమాలీ వృత్తిని నమ్ముకొని ఆకునూరు గ్రామంలో సుమారు 90 మంది హమాలీ కార్మికులు జీవనం సాగిస్తున్నారని, సేద తీరడం కోసం భవనం లేక ఎండ, వర్ష, చలి కాలాల్లో సైతం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోరగా సానుకూలంగా స్పందించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి భవనం నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వారికి కార్మికులు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్, కార్మిక సంఘం నాయకులు ఉడుత సత్యనారాయణ, బోయిని రాజు, కడారి కనకయ్య, కోయినేని యాదయ్య, కడారి నర్సింహులు, బోయిని మల్లేశం, కోయినేని మహేందర్, రేసు యాదగిరి, పోషబోయిన శ్రీకాంత్, ఉడుత మహేందర్, ముచ్చాల నర్సింహులు, బోయిని యాదగిరి, గూడూరు శ్రీను, బూర్గుల వీరయ్య, కడారి రాజు, ఎర్ర అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రాము ఘన నివాళులు

**– కుల రహిత సమాజ నిర్మాణం కోసం బాబూ జగ్జీవన్ రామ్ చేసిన కృషి చరితాత్మకం**



హైదరాబాద్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :

కుల రహిత సమాజ నిర్మాణం కోసం స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని దివంగత డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చేసిన కృషి చరితాత్మకమని జియాగూడ బీజేపీ కార్పొరేటర్ బోహిని దర్శన్ అభివర్ణించారు. బాబూ జగ్జీవన్రామ్ 117వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం ఆయన జియాగూడ ఇమాంపురాలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి, అలాగే నగరంలోని బషీర్ బాగ్లోని జగ్జీవన్ రామ్ ప్రధాన విగ్రహానికి, నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జగ్జీవన్రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని సముపార్జించడంలో, స్వతంత్ర దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపర్చడంలోనే కాకుండా దళిత జనోద్ధరణకు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ తన తుదిశ్వాస వరకూ పాటుపడ్డారని కార్పొరేటర్ బోహిని దర్శన్ గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భాజపా ఎస్సీ మోర్చా నేతలు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మూల మలుపులు ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**– పట్టించుకోని పాలకులు,అధికారులు**

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి

నిత్యం వాహనదారుల రాకపోకులతో రద్దీగా ఉండే రోడ్ల ప్రమాధాకర మూలమలుపులతో ప్రమాదకరంగా మారాయి. జిల్లా వ్యాప్తంగా రోడ్లకు ఇరు వైపుల నాటిన హరితహారం మొక్కలు రోడ్లకు ఇరు వైపుల సగభాగం వరకు ఎపుగా విస్తరించడంతో ముఖ్యంగా మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కన్పించకపోవడంతో వాహనదారులు నిత్యం ఎదో ఒక చోట ప్రమాదాల బారిన పడుతున్నారు.

**సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి**

నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఎక్కడ చూసినా ప్రతి రోడ్డుపై ప్రమాదకర మూల మలుపులు ఉన్నాయి,చెట్లు ముళ్ళపొదలు ఏపుగా పెరిగిన చోట మూల మలుపులు కనిపించని పరిస్థితి నెలకొని ఉంది. గతంలో మూల మలుపుల వద్ద వాహనాలు ఢీకొని గాయపడి మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. మూలమలుపుల వద్ద వాహన



దారులకు రోడ్డు స్పష్టంగా కనిపించేలా చెట్ల కొమ్మలు, ముళ్లపొదలు తొలగించి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, అదేవిదంగా వేగ నియంత్రణకు అవసరమైన చోట్ల స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు అధికారులను,పాలకులను కోరుతున్నారు.

# టైక్వాండో కలర్ బెల్ట్ పరీక్షలు గెలుపొందిన వారికి బెల్టుల ప్రధానం

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి

నాగర్ కర్నూలు జిల్లా టైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం నివాహించిన టైక్వాండో కలర్ బెల్ట్ పరీక్షలకు నాగర్ కర్నూల్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది. బిజినపల్లి మండల కేంద్రం లో నిర్వహించిన పరీక్షలలో నాగర్కర్నూల్ విద్యార్థులు వివిధ రకాల గ్రేట్ బెల్ట్ లను సాదిచరు.వై, జీతన్ కుమార్ గ్రీన్ బెల్ట్, ఎన్.లవన్ రెడ్ బెల్ట్, ఎన్, తనుశ్రీ గ్రీన్ బెల్ట్, ఏ,అనన్య ఎల్లో బెల్ట్,పి,శ్రావణ్ గ్రీన్ బెల్ట్, ఎన్, శ్రీనాథ్ ఎల్లో బెల్ట్,వి,రితిక్ ఎల్లో బెల్ట్,వి,చైత్ర ఎల్లో బెల్ట్,వి,హర్ష ఎల్లో బెల్ట్,పి,రంజిత్ బ్లూబెల్ట్ లను సాధించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర టైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి కె, శ్రీహరి మాస్టర్ మరియు నాగర్ కర్నూల్ జిల్లా టైక్వాండో కార్యదర్శి బి,శేఖర్ మాస్టర్ కోశాధికారి



ఎన్,అశోక్ మాస్టర్ మరియు సీనియర్ కోచ్‌లు శ్రీనివాసులు, చెట్టి మారుతి, ధనలక్ష్మి,శ్రీను,భాస్కర్ పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నర్వ ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి :

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రత్యేకంగా కృషి చేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. నర్వ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమర యోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని ఆయన జీవితం స్ఫూర్తి దాయకమని, దళిత వర్గాల అభివృద్ధి కోసం చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు,



ఎమ్మార్పీఎస్, వివిధ పార్టీల ముఖ్య నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# శనేశ్వర స్వామికి తిల,తైలాభిషేక పూజలు

నాగర్ కర్నూల్,(టౌన్)ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి

బిజినెపల్లి మండల పరిధిలోని నంది వడ్డేమాన్ గ్రామంలో శనివారం శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి బిజినపల్లి మండల కేంద్ర ఎస్ఐ శ్రీనివాసులు దంపతులు ప్రత్యేకంగా తిల తైల అభిషేకాల పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు డాక్టర్ గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం సూర్యుడు రాజు అని చంద్రుడు మంత్రిగా ద్రాచార రీత్యా ఉన్నట్లు తెలిపారు. ఈ విశ్వావసు సంవత్సరంలో శనేశ్వర స్వామిని పూజించిన ఆరాధించినవిశేష పలితం ఉంటున్నది అన్నారు. అనంతరం గోన బుద్ధారెడ్డి కాలంనాటి బ్రహ్మ సూత్రం గల పరమశివునికి భక్తులచే సామూహిక రుద్రాభిషేకపూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు తెలిపారు. భక్తులు జమ్మి చెట్టుకు 19 ప్రదక్షణలు వేదమంత్రచరణల మధ్య చేశారు. అమావాస్య శనివారం కావడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆల్పా హారం,నీటివసతి కల్పించారు. తెలుగు సంవత్సరంలో చివరి రోజు కావడం విశేషం అని అన్నారు. గణపతి,



నందీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఆలయ కమిటీ సభ్యులు కేంచే రాజేష్ ప్రభాకర్, పుల్లయ్య,వీర శేఖర్, ఆలయ ఆర్చకులు గవ్వమఠం శాంతి కుమార్, ఉమమహేశ్వర్, సిబ్బంది గోపాల్ రెడ్డి భక్తులు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంతటిలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్, (టౌన్)ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని శనివారం మంతటి గ్రామంలో లబ్ధిదారులకు స్వయంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నామని అందులో భాగంగా,ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని ఈ పథక ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలవ్వాలని, బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు గారు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, మండల నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్ ఏర్పాటుచేసిన సమావేశంలో ఉమ్మడి జిల్లాల మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు





**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 05:**

శనివారం రోజున బి ఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఎర్రవెల్లి నివాసంలో పార్టీ నాయకుల యొక్క సమావేశం నిర్వహించిన ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు కేటీఆర్,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు సిహెచ్. లక్ష్మారెడ్డి,ఎస్.నిరంజన్ రెడ్డి,వీ.శ్రీనివాస్ గౌడ్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,చిట్టెం రామ్మోహన్ రెడ్డి,పట్నం నరేందర్ రెడ్డి,ఆల వెంకటేశ్వర్ రెడ్డి,బీరం హర్షవర్ధన్ రెడ్డి,మర్రి జనార్ధన్ రెడ్డి,గువ్వల బాలరాజు,జైపాల్ యాదవ్,మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ నేతలు డా. ఆంజనేయ గౌడ్,గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బాస్ హనుమంతు నాయుడు, గట్టు యాదవ్,తదితరులు పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ముఖ్య నేతలు మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, బానోత్ హరిప్రియ నాయక్,రేగ కాంతారావు, ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి నేతలు మాజీ మంత్రి,ఎమ్మెల్యే జి. జగదీశ్ రెడ్డి,ఎమ్మెల్సీ కోటిరెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు మరియు పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఆకలి తీర్చేందుకే సన్న బియ్యం ఎమ్మెల్యే డాక్టర్.రాజేష్ రెడ్డి





**నాగర్ కర్నూల్, ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి**

పేద ప్రజల ఆకలి తీర్చేందుకే ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణి పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండలం కీమ్యాతాండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం పంపిణీ చేసిన సన్న బియ్యంతో చేసిన భోజనాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకం పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని,సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని,పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహారాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమన్నారు. సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా చర్యలు తీసుకోవాలని, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కీమ్యా తాండ రేషన్ కార్డు లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం, ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ తమతో భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, ఇంతకు ముందు కిరాణా దుకాణాలలో సన్న బియ్యం కొనుగోలు చేసేవారమని, ఇప్పుడు ఖరీదు చేసే అవసరం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం అందిస్తుందని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# సీతా దయాకర్ రెడ్డిని సన్మానించిన నాయకులు



**నర్వ ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ గా నియమితులైన కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి ని నర్వ మండల నాయకులు శాలువా కప్పి సన్మానించారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి తప్పక గుర్తింపు లాభిస్తుందాన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తూ, పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తున్న శ్రమకు తగ్గ ఫలితంగానే ముఖ్యమైన పదవి రావడం జరిగిందని పలువురు అన్నారు. తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మరియు చైర్మన్ గా భాద్యతలు స్వీకరించిన సీత దయాకర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.

# సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు



**నర్వ ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి :**

నర్వ మండలంలోని రాయికోడ్ గ్రామంలో ఆంజనేయ స్వామీ దేవాలయం శ్రీరామ నవమి వేడుకలకు ముస్తాబైంది. శ్రీరామనవమి ఉత్సవాలను రెండు రోజులపాటు నిర్వహిస్తారు. ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు ప్రజలు, భక్తులు భారీగా తరలివస్తారు. ఆదివారం ఉదయం 8:00 గంటలకు గ్రామంలో స్వామివారిని ఊరేగిస్తారు. ఆలయ ప్రాంగణంలో మధ్నాహం 12 గంటలకు సీతారాముల కల్యాణం నిర్వహించనున్నారు. ఈ కళ్యాణ మహోత్సవం వేడుకలలో గ్రామస్తులు, భక్తులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.